Generated by Foxit PDF Creator © Foxit Software
http://www.foxitsoftware.com For evaluation only.



పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ । డా॥బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూ॥ గోదావరి । ప॥ గోదావరి । ఏలూరు

# జిన్నూరు వంతెనకు నూతన జీవం





## రెండు నెలల్లో పూర్తయ్యేలా పనులు వేగవంతం

**పెనుమంట్ర, పెన్ పవర్,ఆగస్టు 03:**

మండలంలో జిన్నూరు గ్రామం మెయిన్ రోడ్డుపై ఉన్న వంతెన దెబ్బతినడంతో స్థానిక ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. వర్షాకాలంలో వంతెనపై ఏర్పడిన బీటలు, చీలికలు ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారుతున్న తరుణంలో ఆదివారం రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డా. నిమ్మల రామానాయుడు స్వయంగా పరిస్థితిని సమీక్షించారు. వంతెన వద్ద అధికారులతో కలిసి పరిశీలన చేసిన ఆయన, తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ వంతెన ప్రజల ప్రాణాలకు సంబంధించినది. ఎలాంటి జాప్యం లేకుండా, వంతెన అప్రోచ్ పనులను రెండు నెలల్లోగా పూర్తి చేయాలని అధికారులను కఠినంగా హెచ్చరించారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ గతంలో ఈ వంతెన అప్రోచ్ నిర్మాణానికి ప్రభుత్వం 2016లో రూ.1.23 కోట్లు మంజూరు చేసి పనులు ప్రారంభించింది. 2019 వరకు కొంతవరకు పనులు కొనసాగినా, తర్వాత అధికార మార్పుతో పనులు నిలిచిపోయాయి. మంత్రివర్యులు విమర్శిస్తూ అదే సమయంలో వచ్చిన ఇన్‌చార్జ్‌లు కేవలం కుర్చీలు ఆక్రమించి అధికారాన్ని అనుభవించారు తప్ప, ప్రజల కోసం పని చేయలేదని అన్నారు. కూటమి ప్రభుత్వం చర్యలు 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత తక్షణమే ప్రజల సంక్షేమానికి మొదటి ప్రాధాన్యత ఇచ్చింది. ఈ వంతెన పనులను రెండు నెలల్లోగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని మంత్రి హామీ ఇచ్చారు. వంతెన పూర్తైతే, జిన్నూరు గ్రామం సహా చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు రాకపోకలలో మేలు కలుగుతుంది. వాణిజ్యానికి, విద్యార్థులకు, అత్యవసర సేవలకు ఇది ముఖ్యమైన మార్గం కావడంతో ప్రజలు ఎదురుచూస్తున్నారు.

### అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి

# గంగవరం ప్రాజెక్టు మహాసభ డిమాండ్

**గంగవరం, పెన్ పవర్ ,ఆగస్టు 3:**

అంగన్వాడీ సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఏపీ అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ డిమాండ్ చేసింది ఆదివారం గంగవరంలో గంగవరం ప్రాజెక్ట్ మహాసభ నిర్వహించారు .ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కనీస వేతనాలను అమలు చేయాలని, ప్రభుత్వం పేదలకు అందించే సంక్షేమ పథకాలను అంగన్వాడీ సిబ్బంది కూడా వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. దీర్ఘకాలికంగా అపరిష్కృతకంగా ఉన్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రాజెక్ట్ అధ్యక్షురాలుగా కే నాగదేవి, కార్యదర్శిగా కె రాణి, కోశాధికారిగా జి వెంకయ్యమ్మ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.




### నూతన జీవోలతో విద్యార్థి సంఘాల

# గొంతు నొక్కడం అప్రజాస్వామికం




**జగ్గంపేట, పెన్ పవర్, ఆగస్టు 3:**

పాఠశాలల్లోకి మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు మినహా ఎవరిని అనుమతించరాదని పాఠశాల విద్యాశాఖ ఇచ్చిన ఉత్తర్వులు విద్యార్థుల స్వేచ్ఛను, ప్రజాస్వామ్య హక్కులను హరించే విధంగా ఉన్నాయని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పిడిఎస్ యు విజృంభణ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కడితి సతీష్ విమర్శించారు. ఆదివారం జగ్గంపేటలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాఠశాల విద్యా కమిషనర్ ఇచ్చిన ఉత్తర్వులు మూలంగా పాఠశాలల విద్యార్థులు తమ స్వేచ్ఛను కోల్పోతారని అన్నారు. ఇది విద్యార్థులు ఎదుర్కొనే సమస్యను తెలుసుకునేందుకు వెళ్లిన వారికి ఈ ఉత్తర్వులు ద్వారా అనుమతులు ఉండబోవని, దీని ద్వారా విద్యార్థుల సమస్యలు బయటకు రాకుండా విద్యార్థుల నోరునొక్కే ప్రయత్నం అవుతుందని ఆయన తెలిపారు. ఇటువంటి వైఖరి సరైనది కాదని, విద్యాశాఖకు మంత్రిగా ఉన్న నారా లోకేష్ కు తెలియదా? ఎటువంటి రాజకీయాలకు తావుఇవ్వవద్దని చెప్తున్న విద్యాశాఖ తల్లికి వందనం పథకం ప్రచారంలో రాష్ట్రంలో ఉన్న అన్ని స్కూల్లో ప్రజా ప్రతినిధులు చేసిన ప్రసారాలు, జరిగిన సదస్సులు, పేరెంట్స్ మీటింగ్లో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులు, వారి అనుచరులు చేసిన హడావుడి చూడలేదా మీరు అని ప్రశ్నించారు. పాఠశాల విద్యాశాఖ ఇచ్చిన ఉత్తర్వులు రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.లేని పక్షంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేపడతామని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి డి ఎస్ యు విజృంభణ) హెచ్చరిస్తుంది. ఈ సమావేశంలో విద్యార్థులు పాల్గొన్నారు.

# బ్లీచింగ్ లో బొక్కేసారు !

## పంచాయతీల్లో నిధుల గోల్ మాల్ గుట్టుగా డ్రా చేసి సొమ్ము స్వాహా

**ఏలూరు ఆగస్టు 3 పెన్ పవర్ :**

గ్రామీణ ప్రాంతాల్లో పరిసరాల పరిశుభ్రతకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాధాన్యం ఇస్తున్నాయి. మురుగు కాలువల నిర్వహణ, దోమల నివారణ దోమల నివారణ కార్యక్రమాలు చేపట్టి పారిశుద్ధ్యం మెరుగుపరచడంతో పాటు ప్రజారోగ్య పరిరక్షణకు పాటుపడుతున్నాయి. అధికారులు పంచాయతీల నిర్వహణకు మంజూరు చేస్తున్న నిధుల వ్యయం పై సరైన పర్యవేక్షణ చేయకపోవడంతో క్షేత్రస్థాయిలో పనులు చేయకుండానే నిధులు కాజేస్తున్నారు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో పంచాయతీల నిధులు భారీగా దోపిడీకి గురయ్యాయి.



పంచాయతీల్లో పారిశుద్ధ్యం నిర్వహణకు బ్లీచింగ్, సున్నం, దోమలను నివారణకు అబెట్ , మురుగునీటిపై చల్లే వేస్ట్ ఆయిల్ వంటి వాటిని కొనుగోలు చేయకుండానే నిధులు డ్రా చేసుకొని జేబులో నింపుకొన్నారు. కొటేషన్ల పేరుతో ఖాళీ బిల్లులు పొందిన కొందరు గుట్టు చప్పుడు కాకుండా వాటిపై తప్పుడు బిల్లులు రాసుకొని రూ. లక్షలు కాజేసిన ఉదంతాలు పి జి ఆర్ ఎస్ కు వచ్చిన ఫిర్యాదులను మండల స్థాయి అధికారులు నొక్కి పెట్టడంతో చాలావరకు ఫిర్యాదులు వెలుగు చూడడం లేదు. జిల్లాలోని పంచాయతీల నిర్వహణపై అధికారుల పర్యవేక్షణ కొరవడింది. అక్కడ చేపట్టాల్సిన అభివృద్ధి పనులను స్థానిక పాలకవర్గాలే చూసుకుంటాయననే ఆలోచనతో ఉన్నతాధికారులు అటువైపు చూడడం లేదు. దీంతో మండల విస్తరణ అధికారులతో పాటు, ఆరోగ్య కార్యకర్తలు, పారిశుధ్య నిర్వహణ బాధ్యతలు చూస్తుండగా వారి మధ్య సమన్వయం లేకపోవడంతో నిధులు ఇష్టారాజ్యంగా డ్రా చేస్తున్నారు. 15వ ఆర్థిక సంఘం, స్టాంప్ డ్యూటీ, స్థానిక పన్నుల రూపంలో వస్తున్న ఆదాయాన్ని గుర్తు చప్పుడు కాకుండా నొక్కేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా గ్రామ పంచాయతీలు, పంచాయతీ డివిజన్లు ఉన్నాయి. క్షేత్రస్థాయిలో పరిశీలనకు డిపిఓ, డి ఎల్ పి ఓ లు ఉన్నారు. క్షేత్ర స్థాయిలో వీరి పర్యవేక్షణ అంతంత మాత్రంగానే ఉంటుంది.

**చెక్ పవర్ రద్దయినా...:** ఏటా జిల్లాలో బ్లీచింగ్ పౌడర్, దోమల నివారణ చర్యలకు రూ.8 కోట్లకు పైబడి నిధులు వెచ్చిస్తున్నారు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో పంచాయితీ నిధులు ఎక్కువగా పక్కదారి పట్టాయి. పనులు చేయకుండానే నిధులు డ్రా చేసుకోవడంతో జిల్లాలో పదిమంది సర్పంచులకు చెక్ పవర్ లు రద్దయ్యాయి. నిబంధనలు అతిక్రమించి చేయని పనులకు ఎడాపెడా నిధులు డ్రా చేయడం, వోచర్లు లేకుండానే ఖాతాల్లో జమ చేసుకోవడం వంటి తప్పిదాలు కోట మీ ప్రభుత్వంలో వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా అధికారులు విచారణ చేపడితే జిల్లా వ్యాప్తంగా అక్రమాలు బయటపడే అవకాశం ఉందని పలు పంచాయతీల పాలకవర్గ సభ్యులు వ్యాఖ్యానిస్తున్నారు. ఇటీవల బయటపడ్డ అవినీతి ఆరోపణ నేపథ్యంలో ద్వారకా తిరుమల పంచాయతీ సర్పంచ్, ఏలూరు మండలం జాలిపూడి పంచాయతీ సర్పంచ్, చెక్ లింగపాలెం మండలం ఎండిఓ ను, దెందులూరు సర్పంచ్,పవర్ రద్దు తో పాటు కొంతమంది ఈవోపీఆర్డీలకు మెమోలు జారీ చేశారు. జిల్లా పంచాయతీ అధికారిని వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా విచారించి, అవినీతికి పాల్పడిన అధికారులు, పంచాయతీ సర్పంచులు, కార్యదర్శులపై చర్యలు తీసుకోవాలని పలువురు గ్రామ పంచాయతీ ప్రజలు కోరుతున్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ బాధ్యత

## రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్




**అమలాపురం, పెన్ పవర్ ఆగస్టు 3 :**


శ్రమను ఆయుధంగా భావించి జీవనాధారం సాగిస్తున్న ఆటో కార్మికులకు ప్రభుత్వ పరంగా అండగా ఉండి ఆదుకుంటామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆటో కార్మికులకు హామీ ఇచ్చారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలోని అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ లో ఆదివారం జరిగిన ఆంధ్ర ఆటోవాలా సదస్సులో మంత్రి సుభాష్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.ఆటో కార్మికుల కోసం ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ తూచా తప్పకుండా అమలు చేస్తామన్నారు. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ బాధ్యత అని, ఆటోవాలాలు తమ శ్రమ శక్తిని ఆయుధంగా మార్చుకొని తమ కుటుంబాల కోసం కష్టపడుతున్నారని,వారి పక్షాన కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. మోటార్ వాహన చట్ట ప్రకారం నిబంధనలు పాటిస్తూ అధికారులకు సహకరించాలని సూచించారు.కార్మికులకు ఏ కష్టం వచ్చినా ఆదుకునేందుకు తాను ఎప్పుడూ ముందు వరుసలో ఉంటానని,ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. మమ్మల్ని నమ్ముకుని ఎదురు చూస్తున్నా కుటుంబాల కోసం ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ క్షేమంగా జీవించాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరు వ్యక్తిగత భీమా ఉండాలని సూచించారు.ఈ సందర్భంగా పలువురు ఆటో యూనియన్ సంఘాల నాయకులు కొన్ని ప్రతిపాదనలు మంత్రి సుభాష్ దృష్టికి తీసుకువచ్చారు. ఆగస్టు 15 నుంచి ప్రభుత్వం మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం కల్పించనున్న నేపథ్యంలో తమ ఉపాధికి భంగం వాటిల్లుతుందని,తమకు వృత్తి ఉపాధి రక్షణ కల్పించాలని కోరారు.ఆటో రంగంపై ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 20 లక్షల మంది జీవనోపాధి పొందుతున్నారని, ఆ కుటుంబాలకు బతుకు భరోసా కల్పించాలని కోరారు. పేదరికంలో ఉన్న కుటుంబాలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పి 4 ద్వారా దత్తత తీసుకోని ఆర్థికంగా భరోసా ఇవ్వాలని కోరారు. ఆర్టీసీ బస్సు సర్వీసులకు ఆటోలను అనుసంధానం చేసి కార్మికులకు ఉపాధి కల్పించాలని ప్రతిపాదించారు.ప్రస్తుతం ఉన్న డీజిల్ ఆటోలను ఎలక్ట్రికల్ ఆటోలుగా రీప్లేస్ చేసి, డీజిల్ ఆటోలను పరిశ్రమలు ,ఆయా కార్పొరేషన్ ద్వారా తీసుకుని కాలుష్య నివారణకు చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రతి జిల్లాకు ఒక కోపరేటివ్ స్టోర్ ను ఏర్పాటు చేసి ఆటోల విడిభాగాలు తక్కువ ధరకు లభ్యమయ్యేలా చర్యలు తీసుకోవాలని అభ్యర్థించారు. సమస్యలపై తక్షణం స్పందించిన మంత్రి సుభాష్ సమస్యలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి, ఆటో కార్మికులకు న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.అనంతరం ఆటో యూనియన్ నాయకులు మంత్రి సుభాష్ ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ది ఆంధ్ర ఆటోవాలా వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వాసంశెట్టి సత్తిరాజు. ఉమ్మడి ఏ యు టి యు సి జిల్లాల అధ్యక్షులు కే .సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

Generated by Foxit PDF Creator © Foxit Software
http://www.foxitsoftware.com For evaluation only.



# చిన్న శంకర్లపూడి అగ్ని ప్రమాద బాధితులకు క్రాంతి ఆర్థిక సాయం

- ఆరు కుటుంబాలకు జనసేన నేత బార్లపూడి క్రాంతి పరామర్శ
- బాధితులకు రూ.30,000 రూపాయల ఆర్థిక తోడ్పాటు



**ప్రత్తిపాడు, పెన్ పవర్, ఆగష్టు 03 :**
మండలంలోని చిన్న శంకర్లపూడిలో శుక్రవారం అర్ధరాత్రి చోటుచేసుకున్న తీవ్ర అగ్నిప్రమాదం ఆరు కుటుంబాలను నిరాశ్రయులుగా మార్చింది. మంటల్లో ఆయా కుటుంబాల ఇళ్లు, సామాన్లు దగ్ధమయ్యాయి. ఘటన జరిగిన వెంటనే సమాచారం తెలుసుకున్న కూటమి



నాయకులు సూర్నీడి సురేష్ కుమార్, బొంగు నాని ద్వారా ఈ విషయం తెలుసుకున్న జనసేన నాయకురాలు బార్లపూడి క్రాంతి గ్రామానికి చేరుకొని బాధితులను పరామర్శించారు. అగ్నిప్రమాదం బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి ఒక రైస్ బ్యాగ్, నిత్యావసర సరుకులు మరియు రూ.5,000 చొప్పున మొత్తం రూ.30,000 ఆర్థిక సహాయం అందించారు. బార్లపూడి క్రాంతి మాట్లాడుతూ, "ఇలాంటి విపత్తుల్లో జనసేన పార్టీ ప్రజల పక్షాన నిలుస్తుంది. ఇవే కాక ప్రభుత్వ సహాయం అందించేందుకు కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట జనసేన నాయకులు పిల్లా పద్మరాజు, కర్రి దుర్గ, నల్లల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. గ్రామస్తులు జనసేన నాయకురాలి స్పందనను అభినందించారు.

# మానవతా హృదయం... సహాయక హస్తం

## వృద్ధునికి వసుధ ఫౌండేషన్ రూ.10,000 ఆర్థికసాయం



**పెనుమంట్ర,పెన్ పవర్,ఆగష్టు 03:**
పాలకొల్లులో ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వసుధ ఫౌండేషన్ కన్వీనర్ పెనుమత్స బుద్దరాజు, పెనుమత్స జగపతిరాజు కలిసి, సత్యనారాయణరాజు కుమారుడు వీర్రాజుకు అందజేశారు. వైద్య ఖర్చుల నిమిత్తం రూ.10,000 ఆర్థిక సహాయాన్ని వసుధ ఫౌండేషన్ ద్వారా మంజూరు చేయించారు. నర్సాపురం మండలం మానవత్వం మళ్లీ ఒకసారి వెలుగులా మెరసింది. దర్భ రేవు గ్రామానికి చెందిన చేకూరి సత్యనారాయణరాజు (85) గత కొంతకాలంగా పెరాలసిస్ వ్యాధితో బాధపడుతూ మంచానికే పరిమితమయ్యారు. వృద్ధాప్యం, ఆరోగ్య సమస్యల మధ్య ఆ కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతోంది. ఈ విషయం తెలిసిన వెంటనే వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకట్రామరాజు స్పందించి, మానవతా స్ఫూర్తిని చాటారు. ఈ సందర్భంగా సత్యనారాయణరాజు కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఇలాంటి సంక్షోభ సమయంలో మాకెవరో ముందుకొచ్చి మానవతా దృక్పథంతో చేయూతనిచ్చారు. మంతెన వెంకట్రామరాజు గారి వంటి మనుషులు సమాజానికి పథప్రదాతలు అంటూ కృతజ్ఞతలు తెలిపారు. వసుధ ఫౌండేషన్ తరపున ఎప్పుడూ మానవతా కార్యకలాపాలకు అధిక ప్రాధాన్యం ఇచ్చే మంతెన వెంకట్రామరాజు సమాజంలో ఇలాంటి అవసరమైన వారికి అండగా నిలవడం మన కర్తవ్యం అని పేర్కొన్నారు.

# కోనసీమ ప్రాంతాన్ని ఎడ్యుకేషన్ హబ్ గా తీర్చిదిద్దాలి



**అమలాపురం, పెన్ పవర్ ఆగష్ట్ 03:**
కోనసీమ ప్రాంతాన్ని ఎడ్యుకేషన్ హబ్ గా తీర్చిదిద్దుటకు ప్రతీ ఒక్కరూ పాటుపడాలని ఎస్పీ సత్తిబాబు పిలుపునిచ్చారు. శ్రీ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ ద్వారా పోలీసు ఉద్యోగాలు సాధించిన 14 మందికి అభినందన సభను అమలాపురం లోని ఒక ప్రైవేట్ హోటల్ ఆడిటోరియం నందు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ అభినందన కార్యక్రమానికి ముఖ్యతిథులుగా విజయవాడ సూపరెండెంట్ అఫ్ పోలీస్ మోకా సత్తిబాబు ముఖ్య అతిథి గా పాల్గొని ప్రసంగించారు. కులమతాలకతీతంగా పేద ప్రజలకు సహాయపడడమే మా లక్ష్యమని, మాకు మార్గదర్శి, ప్రపంచ మేధావి డా. బిఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లో పెదలకు విద్యను అందించి వారి అభివృద్ధికి కృషి చేస్తున్నామని అన్నారు. కోనసీమలో రాబోయే రోజులలో యువతకు స్వర్ణయుగమేనని అన్నారు. కానిస్టేబుల్ ఉద్యోగం అంటే చిన్న ఉద్యోగం అనుకోవచ్చు కాని పేద కుటుంబాలకు ప్రభుత్వం ఉద్యోగం ఒక వరమని అన్నారు. ఒకొక ఉద్యోగానికి 70 మంది పోటీపడ్డారంటే ఎంత కష్టమో అర్ధం చేసుకోవాలని సత్తిబాబు అన్నారు. ఉద్యోగాలు సాధించిన మీ అందరూ సొసైటీ కి మళ్ళీ ఎంతోకొంత పేదలకు ఉపయోగపడాలన్నదే శ్రీ ఛారిటబుల్ ట్రస్ట్ ఉద్దేశ్యమని అన్నారు.కోనసీమ విద్యకు రాజధానిగా ఉండాలన్నదే నా ఆకాంక్ష అని ఎస్పీ సత్తిబాబు అన్నారు.వచ్చే సంవత్సరం నుండి కార్యక్రమాలు మరింత ఎక్కువ నిర్వహిస్తామని హామీ ఇచ్చారు.ముఖ్యంగా ఈ విజయంలో టీమ్ సభ్యులు నాని, ప్రదీప్, సాయి, సిద్దు నాగరాజు, శేఖర్ శాంతిరాజు, సత్యనారాయణ, వెంకటేశ్వరరావు, సత్తిబాబు, మోహన్, పటేల్ బాబు ఉద్యోగస్తులు అందరికి కృతజ్ఞతలు తెలిపారు.డి.ఎస్.పి టి.ఆర్. కె ప్రసాద్ ప్రజలకు రక్షణ కవచంలాంటిది పోలీసు వ్యవస్థని దానికి పూర్తి స్థాయిలో మీ ఉద్యోగ విధిని నిర్వహించాలని సూచించారు. ప్రతి ఒక్కరికి సహాయపడే సద్గుణం అలవార్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చోల్లంగి అప్పాజీ, ఎస్సీ వెల్ఫేర్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోసంగి బంగార్రాజు, నందిక సిద్ధార్థ కుమార్, రేవు తిరుపతిరావు, తాడికోన సర్పంచ్ సాధనాల వెంకట సూర్య నాగమణి, బత్తుల రమేష్ బాబు, భయ్యా మోహన్ , సాధనాల సత్యనారాయణ,వాకాపల్లి భీమారావు, పెట్టా వెంకటరావు, నేరేడుమెల్లి సత్యనారాయణ, సాధానాల నాగబాబు, దాసరి అప్పలస్వామి పాల్గొన్నారు.

# బుడగా జంగాలను ఎస్సీ జాబితాలో చేర్చాలి



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, ఆగష్టు 3:**
బుడగా జంగాలను ఎస్సీ జాబితాలో చేర్చాలని వారికి సామాజిక న్యాయం జరిగే వరకు తమ పార్టీ అండగా ఉంటుందని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కలిశెట్టి వెంకట్రావు అన్నారు. ఈ నెల 19, 20వ తేదీల్లో తణుకులో జరుగనున్న సీపీఐ పశ్చిమ గోదావరి జిల్లా సమితి 27 వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని తాడేపల్లిగూడెం మండలం చినతాడేపల్లిలో ప్రచారం నిర్వహించారు.కరపత్రాలను ఆవిష్కరించి, ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కలిశెట్టి వెంకట్రావు మాట్లాడుతూ 19 న తణుకులో జరిగే ప్రజాప్రదర్శన, బహిరంగ సభ, 20 న జరిగే ప్రతినిధుల సభలకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ , సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు డేగా ప్రభాకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తాటిపాక మధు తదితరులు హాజరవుతున్నారన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న మతతత్వ కార్పోరేట్ అనుకూల విధానాలు, రాజ్యాంగ స్వయం ప్రతిపత్తి సంస్థలను నిర్వీర్యం చేస్తూ సాగిస్తున్న అప్రజాస్వామిక విధానాలపైన రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకిచ్చిన సూపర్ సిక్స్ హామీలు అమలు ముఖ్యంగా పేదలకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు ఇళ్ళ స్థలాలు ఇస్తామన్న హామీ అమలు తదితర అంశాలపై చర్చించి మహాసభల్లో పోరాట కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని మహాసభలు విజయవంతానికి అందరూ సహకరించాలని కలిశెట్టి కోరారు. పాలకులు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా మహాసభల వేదికగా విప్లవ శంఖం పూరిస్తామని ప్రజలంతా సమాయత్తం కావాలని కలిశెట్టి వెంకట్రావు పేర్కొన్నారు. ఎస్సీ జాబితాలో తొలగించిన బుడగ జంగాలను తిరిగి ఎస్సీ జాబితాలో చేర్చాలని ఎన్నో ఉద్యమాలు నిర్వహించామని ఆయన గుర్తు చేశారు. ఇప్పటికే కూటమి ప్రభుత్వం దృష్టిలో ఈ అంశం ఉందని వారికి న్యాయం జరిగేలా కృషి చేస్తామన్నారు. సిపిఐ తాడేపల్లిగూడెం పట్టణ కార్యదర్శి మండల నాగేశ్వరరావు మాట్లాడుతూ చినతాడేపల్లిలో 70 జంగాల కుటుంబాలు పార్టీలో చేర డానికి ముందుకు రావడం శుభపరిణామన్నారు.చినతాడేపల్లిలో మంగళవారం జరిగే తాడేపల్లిగూడెం రూరల్ సిపిఐ మహాసభలను జయప్రదం చేయాలని ఆయన కోరారు. తొలుత జంగాల కాలనీలో స్థాని కులతో పార్టీ నాయకులు సమావేశం నిర్వహించి పార్టీ ఆశయాలను, ఉద్యమాలను వివరించి పార్టీలోకి ఆహ్వా నించారు. కార్యక్రమంలో తాడేపల్లిగూడెం మండల కార్యదర్శి ఉల్లింగల జయకృష్ణ, ఒంటెద్దు పెద్దిరాజు, ఒంటెద్దు ముత్యాలు, టేకు ఏసు, కల్యాణ వెంకటరత్నం, కల్యాణ దుర్గారావు, చింతాలు, ఊర అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మాజీ మంత్రి సంజీవరావుకు ఘన నివాళులు



**ప్రత్తిపాడు, పెన్ పవర్, ఆగష్టు 3:**
కేంద్ర మాజీ మంత్రి శ్రీ రామ సంజీవరావు జయంతిని పురస్కరించుకొని ప్రత్తిపాడులో కాంగ్రెస్ పార్టీ నేతలు ఘనంగా నివాళులర్పించారు. కాంగ్రెస్ పీసీసీ సభ్యులు ధర్నాల కోట శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సంజీవరావు చిత్రపటానికి పూలమాలలతో నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కోట శ్రీనివాసులు మాట్లాడుతూ, సంజీవరావు సేవలు దేశానికి మరువలేనివని, ఆయన ప్రజాస్వామ్య, పార్లమెంటరీ జీవితం కొత్త తరం నాయకులకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో దాసరి సత్తిబాబు, ఏనుగుపల్లి రాంబాబు, కందిమల్ల శామ్యూల్ మండల కాంగ్రెస్ శ్రేణులు, యువజన నాయకులు పాల్గొని మౌన ప్రార్థనతో శ్రద్ధాంజలి ఘటించారు.

# బెల్టు షాపులపై దాడులు వ్యక్తిపై కేసు నమోదు



**సీతానగరం, పెన్ పవర్, ఆగష్టు: 3**
అక్రమంగా మద్యం విక్రయిస్తున్న బెల్టు షాపులపై ఆదివారం నాడుఎస్ బి అధికారులు పోలీసులు దాడులు నిర్వహించారు, సీతానగరం మండలంలోని బొబ్బిలంక గ్రామానికి చెందిన వీర మల్ల శివ గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్నారనే సమాచారం పోలీసులకు అందింది దీంతో దాడులు చేయగా సుమారు వ్యక్తి దగ్గరనుండి 61 మద్యం సీసాలను సీజ్ చేసి సదరు వ్యక్తిని అదుపులోకి తీసుకోవడం జరిగిందని అని వ్యక్తిపై కేసు నమోదు చేశామని హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ తెలిపారు.

## తాపేశ్వరం సొసైటీ అధ్యక్షులు గా

# పడాల ప్రమాణ స్వీకారం



**మండపేట పెన్ పవర్, ఆగష్టు 15:**
తాపేశ్వరం శ్రీ వల్లూరి కాశీ విశ్వనాథం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షులు గా పడాల రామకృష్ణరెడ్డి ఆదివారం ప్రమాణ స్వీకారం చేశారు. నూతన కమిటీ ప్రమాణస్వీకారం తాపేశ్వరం సొసైటీ లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు పాల్గొన్నారు. సొసైటీ అధ్యక్షులుగా అర్తమూరు గ్రామానికి చెందిన పడాల రామకృష్ణారెడ్డి, డైరెక్టర్లు గా ఓలిపల్లి వెంకటరమణ, చీకట్ల గోవిందరాజు లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగుళ్ళ పూలమాలలు, దుశ్శాలువాలతో సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులకు ఎప్పటి కప్పుడు అందుబాటులో ఉంటూ, తమ వంతు సహాయ సహకారాలు అందించాలన్నారు. తొలుత ఎమ్మెల్యే వేగుళ్ళ ను సొసైటీ అధ్యక్షులు పడాల రామకృష్ణారెడ్డి దుశ్శాలువాతో సత్కరించి, మొక్కను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి, మండపేట మార్కెట్ కమిటీ చైర్మన్ చింతపల్లి రామకృష్ణ, మండల అధ్యక్షులు కర్రి తాతరావు, మాజీ అధ్యక్షులు యరగతపు బాబ్జి, కూటమి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# జనసేన పార్టీ కార్యాలయానికి భూమి పూజ

## వైస్ ఎంపీపీ బండారు సాంబశివరావు




**కూనవరం, పెన్ పవర్, ఆగష్టు 3:**
అన్యాయాన్ని ప్రశ్నించే ఆలోచన నుండి ఆవిర్భవించిన జనసేన పార్టీని ప్రారంభం నుండి మండలంలోని పార్టీ క్యాడర్ ను పెంచి కష్టాల్లో ఉన్నవారికి తన వంతుగా సహాయం చేసిన యువ నాయకుడు వైస్ ఎంపీపీ బండారు సాంబశివరావు జనసేన పార్టీ కార్యాలయానికి భూమి పూజ చేసి నాంది పలికారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుండి మండలంలో కార్యాలయం లేకపోవడంతో సమస్యలతో వచ్చినా ప్రజలు ఎక్కడ ఉండాలో తెలియక సతమతమవుతున్నారని,పార్టీ నాయకులు ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు చర్చించుకోవాలన్నా కార్యాలయం లేకపోవడంతో ఇబ్బంది పడుతున్నామని అందులో భాగంగానే పార్టీ కార్యాలయం ఏర్పాటు చేయాలని ఆలోచన చేయడం జరిగిందని వైస్ ఎంపీపీ అన్నారు.ప్రజా సమస్యలపై వచ్చిన ప్రజల సమస్యలను పార్టీ కార్యాలయంలోనే పరిష్కరిస్తామని,మండలంలో జనసేన పార్టీ అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జన సైనికులు యాలం శ్రీకాంత్,కుంజ అనిల్, గండికోట పండు, దీపక్, నాగేంద్ర, మౌళి, టీడీపీ, బిజెపి, సీపీఐ నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.





# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు



సంపుటి : 11 సంచిక : 330 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కాకినాడ సోమవారం 4 ఆగస్టు 2025 వెల : 5/-రూ॥

VOLUME : 11 ISSUE :330 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAKINADA MON 4 AUGUST 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Kakinada,Visakhapatnam, Ongole Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur


## లిక్కర్ కేసు ఓ కట్టుకథ..

### రూ.2000 నోట్ల వీడియోతో కుట్ర బట్టబయలు

- అసలు ఉనికిలోనే లేని లిక్కర్ కేసును సృష్టించారని అంబటి ఆరోపణ
- వైసీపీ నేతలను వేధించడానికే ప్రభుత్వం కుట్ర చేస్తోందని విమర్శ
- చెవిరెడ్డి అనుచరుడిదంటూ ప్రచారంలో ఉన్న వీడియోపై కీలక వ్యాఖ్యలు
- రూ.2000 నోట్ల వీడియోతో కేసును పక్కదారి పట్టిస్తున్నారని ఫైర్
- ఏసీబీ కోర్టు ఆదేశాలతో చంద్రబాబు సిట్ కుట్ర బయటపడిందన్నారు
- సీజ్ చేసిన నగదును పరిశీలిస్తే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని వెల్లడి



పెన్ పవర్ డెస్క్:లిక్కర్ కుంభకోణం కేసు పూర్తిగా కల్పితమని, కేవలం వైసీపీ ఇమేజ్ ను దెబ్బతీసి, ఆ పార్టీ నాయకులను వేధించేందుకే ఈ కేసును బనాయించారని మాజీ మంత్రి అంబటి రాంబాబు తీవ్ర ఆరోపణలు చేశారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అనుచరుడికి సంబంధించిందంటూ ప్రచారంలో ఉన్న వీడియో, అసలు విషయాన్ని పక్కదారి పట్టించే ప్రయత్నంలో భాగమేనని విమర్శించారు.

ఆ వీడియోలో కనిపిస్తున్న రూ.2000 నోట్ల కట్టలే ప్రభుత్వ కుట్రకు నిదర్శనమని అంబటి పేర్కొన్నారు. "ఎన్నికలు జరిగింది 2024 మే నెలలో. రూ.2000 నోట్లను రిజర్వ్ బ్యాంక్ మే 2023 నాటికే చెలామణి నుంచి ఉపసంహరించుకుంది. ఇప్పుడు బయటపెట్టిన వీడియోలో స్పష్టంగా రూ.2000 నోట్ల కట్టలు కనిపిస్తున్నాయి. దీన్నిబట్టి ఎన్నికల్లో లిక్కర్ వ్యాపారంతో వచ్చిన డబ్బును చెవిరెడ్డి పంపిణీ చేశారన్న ఆరోపణ అబద్ధమని వారే ఒప్పుకున్నట్టు కాదా?" అని అంబటి ప్రశ్నించారు. ఈ వీడియోను లిక్కర్ కేసుకు ముడిపెట్టడం ద్వారా, చంద్రబాబు వేసిన సిట్ కుట్ర చేస్తోందని ఆయన ఆరోపించారు.ఈ కేసులో సిట్ వద్ద ఎలాంటి ఆధారాలు లేవని, అందుకే కేవలం గాలి మాటలు చెబుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు. కేసులో భాగంగా సీజ్ చేసిన రూ.11 కోట్ల

వివరాలు 2లో..

## కూటమి ప్రభుత్వ సంక్షేమ పాలన చూసి జగన్ లో ఫ్రస్టేషన్



- మీడియా సమావేశంలో మాజీ సీఎం జగన్ పై మండిపడ్డ మంత్రి పార్థసారథి
- భయంతో దిగజారి మాట్లాడుతున్నాడని ఫైర్
- చంద్రబాబుపై ఆయన వ్యాఖ్యలే నిదర్శనం
- ముగ్గురు ముఖ్యమంత్రుల వద్ద పనిచేశా కానీ ఇలాంటి రాజకీయం ఎప్పుడూ చూడలేదన్న మంత్రి
- గెలిచినా ఓడినా నాయకులు ప్రజా సమస్యలపై హుందాగా మాట్లాడేవారని వెల్లడి
- జగన్ ఇందుకు పూర్తిగా విరుద్ధంగా వ్యవహరిస్తున్నాడని విమర్శ

పెన్ పవర్ డెస్క్:కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమం చూసి జగన్ లో ఫ్రస్టేషన్ పెరిగిపోయి వ్యక్తిగత విమర్శలకు దిగుతున్నాడని సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి మండిపడ్డారు. ఈ రోజు ఉదయం టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో మంత్రి మాట్లాడారు. రాష్ట్రంలో వైసీపీ

వివరాలు 2లో..

## కొడాలి నానికి విశాఖ పోలీసుల నోటీసులు.. మరోకేసు నమోదు



పెన్ పవర్ డెస్క్:ఏపీ మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నేత కొడాలి నానికి విశాఖ పోలీసులు నోటీసులు జారీ చేశారు. 2024లో ఏయూలా కాలేజీ విద్యార్థిని అంజనప్రియ ఫిర్యాదు మేరకు నమోదైన కేసులో విచారణకు హాజరుకావాలని

వివరాలు 2లో..

## బాపట్ల జిల్లాలో ఘోరం.. క్వారీలో బండరాళ్లు పడి ఆరుగురు మృతి



పెన్ పవర్ డెస్క్:బాపట్ల జిల్లా బల్లికురవలో ఆదివారం ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. గ్రానైట్ క్వారీలో బండ రాళ్లు మీద పడడంతో ఆరుగురు కార్మికులు దుర్మరణం పాలయ్యారు. పదహారు మంది కార్మికులు

వివరాలు 2లో..



## ఎడిటర్ వ్యూ

## కొడాలి నానిపై వేలాడుతున్న కేసుల కత్తి..ఎప్పుడైనా అరెస్టంటూ?

మాజీ మంత్రి కొడాలి నాని అరెస్ట్ ఎంతో దూరం లేదని ప్రచారం జరుగుతుంది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆయన ఆంధ్రప్రదేశ్ రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. ఆరోగ్య పరమైన సమస్యలు తలెత్తడంతో ఆయన ఎక్కువగా హైదరాబాద్ లోనే ఉంటున్నారు. ఇటీవల కొడాలి నానికి గుండెకు సంబంధించిన ర్జరీ జరిగింది. ఇప్పటికీ ఆయన పూర్తిగా కోలేదని కుటుంబ సభ్యులు చెబుతున్నారు. బయటకు వచ్చినప్పుడు, పోలీస్ స్టేషన్ కు సంతకాలు పెట్టేందుకు వచ్చినప్పుడు కూడా ఆయన బెల్టు తో వస్తున్న ఫొటోలను కూడా సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. పార్టీ అధికారం కోల్పోవడంతో పాటు గుడివాడ నియోజకవర్గంలోతొలి సారి ఓటమి పాలయి కొడాలి నాని నియోజకవర్గానికి కూడా దూరంగా ఉంటున్నారు.

**తిరుగులేదని భావించి...**

గుడివాడలో గెలుపునకు తనకు తిరుగులేదనుకున్న కొడాలి నానికి మొన్నటి ఎన్నికల్లో తొలిసారి ఓటమి ఎదురయింది. పార్టీలు మారినా గుడివాడ ప్రజలు కొడాలి నానిని అదరించారు. కానీ మొన్నటి ఎన్నికల్లో మాత్రం ఆయనకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. నిజానికి ఆ ఓటమిని కొడాలి నాని ఊహించలేదు. గుడివాడ ప్రజలు తనను వదులుకోరని కొడాలి నాని పూర్తి విశ్వాసంతో ఉన్నారు. కానీ అది అతి విశ్వాసం అన్నది తేలిపోయింది. అయితే అధికారంలో ఉన్న ఐదేళ్ల పాటు ఇటు అసెంబ్లీ సమావేశాల్లోనూ, అటు మీడియా సమావేశాల్లోనూ, టీవీ ఇంటర్వ్యూల్లో కొడాలి నాని చేసిన వ్యాఖ్యలను తెలుగుదేశం పార్టీ నేతలు మర్చిపోలేకపోతున్నారు. ఆయనను అరెస్ట్ చేయాల్సిందేనంటూ టీడీపీ సోషల్ మీడియాలో ఎక్కువగా డిమాండ్ వినిపిస్తుంది.

**టీడీపీ నుంచి తొలిసారి గెలిచి...**

2004 కొడాలి నాని టీడీపీ నుంచి తొలిసారి గుడివాడ ఎమ్మెల్యేగా కొడాలి నాని ఎన్నికయ్యారు. 2009లోనూ ఎమ్మెల్యేగా విజయం సాధించారు. 2014 ఎన్నికలకు వచ్చేసరికి వైసీపీలోకి వెళ్లారు.ఆ ఎన్నికలలో విజయం సాధించారు. 2019 ఎన్నికల్లో మాత్రం వెనిగండ్ల రాము చేతిలో ఓటమి పాలయ్యారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు దాదాపు రెండున్నరేళ్లు మంత్రిగా పనిచేశారు. గుడివాడలో తనకు తిరుగులేదని భావించిన కొడాలి నాని ప్రత్యర్థులను ఒక ఆటాడుకున్నారు.దీంతో అధికారం కోల్పోయిన తర్వాత కొడాలి నాని అనుచరులు వరసగా అరెస్ట్ అవుతున్నారు. అన్ని కేసులు బయటకు తీసి పోలీసులు వరస బెట్టి అరెస్ట్ లు చేస్తున్నారు. తర్వాత వంతు కొడాలి నానిదేనని అంటున్నారు.

**మరో కేసు నమోదు కావడంతో...**

తాజాగా మాజీ మంత్రి కొడాలి నానిపై మరో పోలీసు కేసు నమోదయింది. విశాఖ త్రీటౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. చంద్రబాబు నాయుడుతో పాటు ఆయన కుటుంబ సభ్యులపై చేసిన అనుచిత వ్యాఖ్యలపై అంజనా ప్రియ అనే మహిళ పోలీసులకు ఫిర్యాదు చేశారు. చంద్రబాబుతో పాటు వారి కుటుంబ సభ్యులను కించపర్చే విధంగా పోస్టులు పెట్టారంటూ ఫిర్యాదు చేశారు. దీంతో మాజీ మంత్రి కొడాలి నాని పై పోలీసులు కేసు నమోదు చేసి గుడివాడలోని ఆయన ఇంటికి వెళ్లి 41 సీఆర్పీసీ సెక్షన్ కింద నోటీసులు జారీచేశారు. విచారణకు రావాలని కోరారు. అయితే కొడాలి నాని గుడివాడలో లేకపోవడంతో ఇంటివద్ద ఉన్న నాని మనుషులకు ఆ నోటీసులు అందచేసినట్లు తెలిసింది. ఈ కేసులో కొడాలి నానిని అరెస్ట్ చేసే అవకాశం ఎక్కువగా ఉందని కృష్ణా జిల్లాలో పెద్దయెత్తున ప్రచారం జరుగుతుంది. మరి ఏం జరుగుతుందన్నది చూడాలి.

# కొడాలి నానికి విశాఖ పోలీసుల నోటీసులు.. మరోకేసు నమోదు

- మొదటి పేజీ తరువాయి

ఈ నోటీసులలో ఆదేశించారు.వైసీపీ ప్రభుత్వంలో మంత్రిగా వ్యవహరించిన కొడాలి నాని మూడేళ్ల పాటు చంద్రబాబు, లోకేశ్ లను అసభ్యకరరీతిలో దుర్భాషలాడారని అంజనప్రియ ఆరోపించారు. ఓ మహిళగా ఆ తిట్లను భరించలేకపోయానని 2024లో విశాఖ త్రీటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఐటీ యాక్టు U/s 353(2), 352, 351(4) సెక్షన్ల కింద సి.ఐ రమణయ్య అప్పట్లో కేసు నమోదు చేశారు.తాజాగా ఈ కేసుకు సంబంధించి విచారణకు హాజరుకావాలని పోలీసులు నోటీసులు జారీ చేశారు. ఆదివారం కృష్ణా జిల్లా గుడివాడలోని కొడాలి నాని ఇంటికి వెళ్లిన పోలీసులు విచారణకు రావాలని 41 సీఆర్పీసీ నోటీసులు అందజేశారు.

## బాపట్ల జిల్లాలో ఘోరం.. క్వారీలో బండరాళ్లు పడి ఆరుగురు మృతి

- మొదటి పేజీ తరువాయి

క్వారీలో పని చేస్తుండగా అకస్మాత్తుగా బండరాళ్లు కిందపడ్డాయని ప్రత్యక్షసాక్షులు తెలిపారు. దీంతో ఆరుగురు కార్మికులు రాళ్ల కింద పడి నలిగిపోయారని వివరించారు. చనిపోయిన వారంతా ఒడిశాకు చెందిన వారని అధికారులు వివరించారు. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, రెస్క్యూ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.

## లిక్కర్ కేసు ఓ కట్టుకథ..

- మొదటి పేజీ తరువాయి

నగదు విషయంలో ఏసీబీ కోర్టు ఇచ్చిన ఆదేశాలతో ప్రభుత్వ కుట్ర బయటపడిందని తెలిపారు. ఆ నోట్ల సీరియల్ నంబర్లను నమోదు చేసి, ఫోటోలు తీయమని కోర్టు ఆదేశించినప్పటికీ, సిట్ అధికారులు ఆ ఆదేశాలను పక్కనపెట్టి, ఆధారాలను నాశనం చేసేందుకు ఆ నగదును హడావుడిగా బ్యాంకులో జమ చేశారని ఆరోపించారు. దీనిపై నిందితుల తరఫు న్యాయవాదులు కోర్టును ఆశ్రయించగా, స్వాధీనం చేసుకున్న నోట్లను విడిగా ఉంచాలని న్యాయస్థానం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిందని గుర్తుచేశారు. కోర్టు ఆదేశాల ప్రకారం ఆ నోట్లను పరిశీలిస్తే, అవి ఎప్పుడు, ఎక్కడి నుంచి విడుదలయ్యాయో తేలిపోతుందని అంబటి వివరించారు. ఒక తప్పును కప్పిపుచ్చుకోవడానికి చంద్రబాబు ప్రభుత్వం మరొక తప్పు చేస్తోందని, అక్రమ అరెస్టులు, తప్పుడు ప్రచారాలతో రాజకీయ లబ్ధి పొందాలని చూస్తోందని దుయ్యబట్టారు. రాష్ట్ర ప్రజలు ఈ పరిణామాలన్నింటినీ నిశితంగా గమనిస్తున్నారని అన్నారు. కాగా, 2019–24 మధ్య వైసీపీ హయాంలో లిక్కర్ కుంభకోణం జరిగిందని, సుమారు రూ.3,500 కోట్ల మేర అక్రమాలు జరిగాయని సిట్ ఆరోపిస్తోంది. దీనిపై విచారణ కొనసాగుతోంది.

## కూటమి ప్రభుత్వ సంక్షేమ పాలన చూసి జగన్ లో ఫ్రస్టేషన్

- మొదటి పేజీ తరువాయి

చేస్తున్న రాజకీయాలు, ఆ పార్టీ నేతలు మాట్లాడుతున్న తీరు, వారి విధ్వంసకర విధానాలు చూస్తుంటే రాజకీయ నేతగా చాలా బాధేస్తున్నదని మంత్రి చెప్పారు. రాజకీయ నేపథ్య కుటుంబం నుంచి వచ్చిన తనకు మూడు దశాబ్దాల అనుభవం ఉందని గుర్తుచేస్తూ.. నాలుగైదు దశాబ్దాల నుంచి రాజకీయాలను చాలా దగ్గరి నుంచి చూస్తున్నానని తెలిపారు. అయితే, వైసీపీ నేతలు వ్యవహార తీరును తాను ఏనాడూ చూడలేదని చెప్పారు.

ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని ఎంత ఘాటుగా విమర్శించినా కూడా ఎక్కడా ఎవరూ వ్యక్తిగత దూషణలకు పాల్పడలేదని మంత్రి పార్థసారథి చెప్పారు. నేతలను కించపరిచేలా మాట్లాడటం, అప్రజాస్వామికంగా మాట్లాడటం ఎక్కడ కూడా తాను చూడలేదన్నారు. అధికార పక్షాన్ని కించపరచడం కోసం అరాచక శక్తులని ప్రోత్సహించడం ఎప్పుడూ చూడలేదన్నారు. హుందాగా ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజా సమస్యలే ప్రాధాన్యంగా పోరాటాలు చేసేవారని చెప్పారు. ఈరోజు వైసీపీ, ఆ పార్టీ అధినేత జగన్ తీరు చూస్తుంటే చాలా బాధేస్తుందని మంత్రి ఆవేదన వ్యక్తంచేశారు. గెలుపు ఓటములు సర్వసాధారణం కానీ గెలిచినా ఓడినా నైతిక రాజకీయాలు చేయాల్సిన బాధ్యత ప్రతీ రాజకీయ నేతపై ఉందన్నారు. బహుశా వైనాట్ 175 నుంచి 11 స్థానాలకు పడిపోవడం మూలంగా జగన్ ఈ విధంగా అనైతికంగా, అప్రజాస్వామికంగా విధ్వంసకర పరిస్థితులను ప్రోత్సహించే విధంగా ప్రవర్తిస్తున్నారు అనిపిస్తోందని మంత్రి తెలిపారు.

ముఖ్యమంత్రిగా చేసిన వ్యక్తి క్రిందిస్థాయి నాయకులకు ఆదర్శంగా ఉండాలని మంత్రి పార్థసారథి హితవు పలికారు. జగన్ పర్యటనలు చూసినా, ఆయన ఉపన్యాసాలు చూసినా ఆయన పత్రికా ప్రకటనలు చూసినా ఆయనలో ఒక ఫ్రస్టేషన్ కనపడుతుందని మంత్రి చెప్పారు. ఆయనలో ఏదో ఒక అభద్రతా భావం కనపడుతుందన్నారు. మాటల్లో నియంత్రణ కోల్పోవటం, వ్యక్తిగత దూషణలకి దిగటం జగన్ కు పరిపాటైందన్నారు. తాను ముగ్గురు ముఖ్యమంత్రుల దగ్గర పనిచేశానని, ప్రస్తుతం చంద్రబాబు దగ్గర మంత్రిమండలిలో ఉన్నానని చెప్పారు. గతంలో తాను మంత్రిగా ఉన్నప్పుడు.. ముఖ్యమంత్రులు రాజశేఖర్ రెడ్డి కానివ్వండి, రోశయ్య కానివ్వండి కిరణ్ కుమార్ రెడ్డి కానివ్వండి ఎవరైనా సరే.. నాలాంటి మంత్రులు ఎవరైనా అప్రజాస్వామికంగా మాట్లాడినా లేకపోతే ఏదైనా భాష సరిగ్గా లేకున్నా కూడా మందలించేవాళ్ళని చెప్పారు. కానీ మమ్మల్ని ఎక్కడా తిట్టమని ప్రోత్సహించలేదని వివరించారు. ప్రస్తుతం చంద్రబాబు కూడా కక్షపూరిత రాజకీయాలు మనకు వద్దని, ప్రజలతో సత్సంబంధాలు ఏర్పాటు చేసుకోవాలని సూచిస్తున్నారు. నియోజకవర్గంలో సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా మీ మీ ఆలోచనలకి పదును పెట్టాలని చెబుతారని మంత్రి వివరించారు.

**గంజాయి బ్యాచ్ కు పరామర్శలా..?**

గంజాయికి బానిసై సమాజంలో అరాచకాలు సృష్టిస్తూ ఆడపిల్లల్ని హింసిస్తున్న వారి మీద పోలీసులు చర్యలు తీసుకుంటే జగన్ వెళ్లి వారిని పరామర్శిస్తున్నాడని మంత్రి మండిపడ్డారు. శాసన సభ్యురాలిగా ఉన్న ఒక సోదరిని నీచాతి నీచంగా దిగజారి మాట్లాడితే అతన్ని మందలించాల్సింది పోయి పరామర్శిస్తున్నాడంటే ఏమనుకోవాలని ప్రశ్నించారు. మహిళల పట్ల జగన్ కు ఉన్న గౌరవం ఏమిటో ఈ ఘటనే చెబుతుందని విమర్శించారు. ప్రజాస్వామ్యానికి ఆమోదయోగ్యమైన భాష మాట్లాడితే తప్పులేదు. కానీ చాలా అనైతికంగా, దిగజారుడుతనంగా మాట్లాడితే చట్టపరంగా చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని మంత్రి హెచ్చరించారు. ఇటువంటి భాషని వాడే మీరందరూ సమాజానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

సంక్షేమం గురించి మాట్లాడడం వేరు, సంక్షేమం చేసి చూపించడం వేరని మంత్రి చెప్పారు. నేడు కూటమి ప్రభుత్వంలో అందే సంక్షేమం కొత్త చరిత్రను తిరగరాస్తోందని, గతంలో ఏ ప్రభుత్వాలు ఇవ్వని స్థాయి సంక్షేమాన్ని నేడు ప్రజలు అందుకుంటున్నారని మంత్రి చెప్పారు. జగన్ లో ప్రస్టేషన్ కు ఇది కూడా కారణం కావచ్చని ఎద్దేవా చేశారు. ప్రజల్లో అన్ని వర్గాల్లో పాజిటివ్ వస్తే తన పరిస్థితి ఏమీ మిగలదు అని ఇలా వ్యవహరిస్తున్నాడు అనిపిస్తోందని మంత్రి అభిప్రాయపడ్డారు.

'దేశంలో నెలకు 64 లక్షల మందికి రూ.2720 కోట్లు పింఛన్లు ఇచ్చే ప్రభుత్వం మరొకటి ఉందా? ఈ నెలతో కలిపి దగ్గర దగ్గర రూ. 40 వేల కోట్లు కేవలం పింఛన్లపై ఖర్చు చేశాం. ఇది కాదా సంక్షేమం? తల్లికి వందనం కింద ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికీ ఆర్థిక సాయం చేశాం. దీనికి దాదాపు రూ. 10 వేల కోట్లు ఖర్చు చేశాం. నాకు డబ్బులు పడలేదు అని ఎవరూ చెప్పే పరిస్థితి లేకుండా చేశాం. దీన్ని ఏమంటారు? 204 అన్న క్యాంటీన్లు పెట్టాం.... ఇప్పటికి 4 కోట్లమందికి పైగా భోజనాలు చేశారు. అంటే జగన్ భాషలో పేదల కడుపునింపడం సంక్షేమం కాదా? 47 లక్షల మంది అన్నదాతల ఖాతాల్లో దాదాపు రూ.3200 కోట్లు వారి అకౌంట్లో జమ చేశాం .....ఇది రైతు సంక్షేమం కాదా? ఆగస్టు 15 నుంచి ఉచిత బస్సు పథకం అమలు చేస్తున్నాం. జగన్ కళ్లు మూసుకుని సంక్షేమం లేదు అని పదే పదే గోల పెట్టి... అదే నిజం అని చెప్పే ప్రయత్నం చేస్తున్నాడు. 16 వేల టీచర్ పోస్టులు భర్తీ చేశాం.... పోలీస్ రిక్రూట్ మెంట్ చేస్తున్నాం...పెట్టుబడుల తెచ్చి మళ్లీ పారిశ్రామిక రంగంలో ఊపు తెచ్చాం. ఇవన్నీ కనిపించడంలేదా ?ప్రతి వర్గానికి సాయంగా నిలుస్తున్నా.. ఉచిత ఇసుక తెచ్చి నిర్మాణ రంగాన్ని నిలబెట్టాం. ప్రజాస్వామ్యంలో రాజకీయ పార్టీలు పోరాటాలు చేయాలి. ప్రభుత్వాలను పశ్నించాలి. ప్రజల కోసం పనిచేయాలి. కానీ జగన్ కు తన సొంత ఉనికి, ప్రయోజనాలు తప్ప మరేమీ పట్టవు. ఇలాంటి రాజకీయ పార్టీలు చరిత్రలో మనుగడ సాగించలేదు.. జగన్ యాక్సిడెంటల్ చీఫ్ మినిస్టర్ గా చరిత్రలో నిలిచిపోతారు ప్రజలు కూడా ఇలాంటి వారి పట్ల చైతన్యంతో ఉండాలి. మంచి చెడు చూడాలి' అని మంత్రి పార్థసారథి చెప్పారు.

## బాపట్ల జిల్లా క్వారీ ప్రమాదంపై సీఎం చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి



బాపట్ల జిల్లాలోని బల్లికురవ క్వారీలో ఘోర ప్రమాదం చోటుచేసుకుని కార్మికులు ప్రాణాలు కోల్పోవడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్వారీలో పనులు నిర్వహిస్తుండగా ఒక్కసారిగా రాళ్లు కూలిపడటంతో ఈ విషాదం జరిగింది. ఈ ఘటనలో పలువురు కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు.ప్రమాద వివరాలు తెలిసిన వెంటనే సీఎం చంద్రబాబు స్పందించారు. కార్మికులు మృతి చెందడం పట్ల ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై సంబంధిత అధికారులతో మాట్లాడిన ఆయన, ప్రమాదానికి గల కారణాలపై ఆరా తీశారు. గాయపడిన వారికి తక్షణమే అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.క్షతగాత్రుల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులను సీఎం ఆదేశించారు. అదే సమయంలో, ఈ ప్రమాదం జరగడానికి దారితీసిన పరిస్థితులపై సమగ్ర విచారణ జరిపి, నివేదిక సమర్పించాలని సూచించారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠినమైన భద్రతా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు దిశానిర్దేశం చేశారు.

## గడ్కరీ ఇంటికి బాంబు బెదిరింపు... గంటల్లోనే నిందితుడిని పట్టుకున్న పోలీసులు!

- నాగ్‌పూర్‌లో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ నివాసానికి బాంబు బెదిరింపు
- ఫోన్ కాల్‌తో పోలీసులు అప్రమత్తం
- బాంబ్ స్క్వాడ్ తనిఖీలు.. నకిలీ కాల్‌గా నిర్ధారణ
- కాల్ చేసింది మద్యం షాపులో పనిచేసే వ్యక్తిగా గుర్తింపు



కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ నివాసానికి బాంబు బెదిరింపు రావడం మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో తీవ్ర కలకలం సృష్టించింది. ఆదివారం ఓ ఆగంతకుడు ఫోన్ చేసి, గడ్కరీ ఇంట్లో బాంబు పెట్టినట్టు బెదిరించాడు. ఈ సమాచారంతో నగర పోలీసులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. వెంటనే ఉన్నతాధికారులు అప్రమత్తమై, ప్రత్యేక బృందాలను రంగంలోకి దించారు.హుటాహుటిన గడ్కరీ నివాసానికి చేరుకున్న పోలీసులు, బాంబ్ స్క్వాడ్ బృందాలు ఆ ప్రాంతాన్ని తమ ఆధీనంలోకి తీసుకున్నాయి. ఇంటి ఆవరణతో పాటు లోపల కూడా క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. ప్రతి అంగుళాన్ని జల్లెడ పట్టినా ఎలాంటి పేలుడు పదార్థాలు లభ్యం కాలేదు. దీంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. ఇది కేవలం ఓ ఆకతాయి చేసిన నకిలీ కాల్ అని నిర్ధారణకు వచ్చారు.మరోవైపు, ఈ బెదిరింపు కాల్‌ను పోలీసులు చాలా సీరియస్‌గా తీసుకున్నారు. ఫోన్ నంబర్ ఆధారంగా దర్యాప్తు చేపట్టిన క్రైమ్ బ్రాంచ్ బృందాలు కొద్ది వ్యవధిలోనే నిందితుడి ఆచూకీని కనుగొన్నాయి. నాగ్‌పూర్‌లోని తులసి బాగ్ రోడ్డులో ఉన్న ఓ మద్యం దుకాణంలో పనిచేస్తున్న ఉమేష్ విష్ణు రౌత్‌గా నిందితుడిని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. అతడు ఎందుకు ఈ బెదిరింపు కాల్ చేశాడనే దానిపై పోలీసులు విచారణ జరుపుతున్నారు.

# ప్రధాని మోదీ ఫస్ట్ ఫిమేల్ బాడీగార్డ్.. అదానో కపేసా ఎవరు?




హైదరాబాద్ పెన్ పవర్: ఇటీవల ప్రధాని మోదీ యూకె పర్యటనలో లక్షలాది మందిని ఆకర్షించింది ఓ దృశ్యం..ఆ సీన్‌లో మోదీ వెనక ఓ మహిళ కనిపిస్తోంది. ఆమె ప్రధాని మోదీ పక్కన నిలబడి ఉన్న మహిళా బాడీగార్డ్. ఆమె పేరు అదానో కపేసా.. ఇప్పుడు ఈమె గురించే సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. ఓ మహిళ అత్యంత కీలక బాధ్యతలో ఉండటాన్ని చూసి నెటిజన్లు ఆశ్చర్యంతో పాటు ప్రశంసలు కురిపించారు.

**ఎవరీ అదానో కపేసా.. ?**

అదానో కపేసా..ప్రధాని మోదీకి తొలి ఫిమేల్ బాడీగార్డ్. అత్యున్నత స్థాయి సెక్యూరిటీ ఫోర్స్ అయిన స్పెషల్ ప్రొటెక్షన్ గ్రూప్ లో ఈమె ఎలైట్ కమాండోగా పనిచేస్తున్నారు. ఈ బృందం ప్రధానమంత్రికి, ఆయన కుటుంబ సభ్యులకు భద్రత కల్పిస్తుంది. కఠినమైన శిక్షణ, సామర్థ్యం ఉన్నవారు మాత్రమే %ఎూా+%లో భాగం కాగలుగుతారు. అదానో కపేసా ఎంపిక భారత భద్రతా వ్యవస్థలో మహిళల పాత్రకు పెరుగుతున్న ప్రాముఖ్యతకు నిదర్శనంగా చెప్పొచ్చు.

అదానో కపేసా..మణిపూర్ కు చెందిన ఇన్ స్ట్రక్టర్. ప్రధాని మోదీ సెక్యూరిటీ టీంలో ఉన్న మణిపూర్ నుంచి తొలి మహిళ. అంతేకాదు.. దేశంలోనే బెస్ట్ సెక్యూరిటీ ఫోర్స్ లో మొదటి మహిళ రికార్డ్ సృష్టించింది. అదానో కపేసా..మొదట హెూంమంత్రిత్వ శాఖ పరిధిలోని కేంద్ర సాయుధ పోలీసు దళం సశస్త్ర సీమా బల్ (%ూాదీ%)లో తన ప్రయాణాన్ని ప్రారంభించింది. ఆమె ఉత్తరాఖండ్ లోని పిథోర్ గడ్ లో 55వ బెటాలియన్ లో సేవలందిస్తోంది. %ఎూా+%లో ఆమె చేరిక దేశంలో భద్రత ,చట్ట అమలులో మహిళలు కీలక స్థానాల్లో అందిస్తున్న సేవలను సూచిస్తుంది.

# వామ్మో..ఇలా చనిపోతున్నారేంటీ.. జిమ్‌లో వర్కవుట్స్ చేస్తుండగా గుండెపోటు.. బెంగాల్ యువక్రికెటర్ మృతి




హైదరాబాద్ పెన్ పవర్: ఇటీవల కాలంలో గుండెపోటుతో మరణాలు ఎక్కువయ్యాయి. చిన్న పిల్లలనుంచి వృద్ధుల వరకు ప్రముఖుల నుంచి సాధారణ ప్రజల వరకు వయసుతో సంబంధం లేకుండా కార్డియాక్ అరెస్ట్ తో చనిపోతున్నారు.క్రికెట్ ఆడుతూ ఒకరు.. డ్యాన్స్ చేస్తూ ఒకరు.. కూర్చున్నవారు కూర్చున్నట్లు కూలిపోయిన సంఘటనలు మనం చూస్తున్నాం.. తాజాగా బెంగాల్ కు చెందిన యువ క్రికెటర్ కూడా గుండెపోటుతో మరణించడం ఆందోళన కలిగిస్తోంది. బెంగాల్ కు చెందిన యువ క్రికెటర్ ప్రియజిత్ జిమ్ సెషన్ లో గుండెపోటుతో మృతిచెందాడు. బెంగాల్ అండర్ 16 క్రికెట్ టోర్నమెంట్ లో అత్యధిక పరుగులు చేసిన 22 యేళ్ల ప్రియజిత్.. బెంగాల్ తరపున రంజీ ట్రోఫీలో ఆడాలని, జాతీయ జట్టులో స్థానం సంపాదించాలని లక్ష్యంతో ఆడుతున్నాడు. క్రికెట్ లో అద్భుత ప్రతిభ కనబరస్తున్న క్రమంలో ప్రియజిత్ జీవిత ప్రయాణం అర్ధంతరంగా ముగిసింది. శుక్రవారం(ఆగస్టు1) ఉదయం జిమ్ లో వర్కవుట్స్ చేస్తుండగా చెమటలు పట్టి ఒక్కసారిగా గుండెపోటు రావడంతో కుప్పకూలిపోయాడు. వెంటనే ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మరణించినట్లు వైద్యులు నిర్ధారించారు. దీంతో స్నేహితులు, బంధువులు,సహచరులు శోకసంద్రంలో మునిగిపోయారు. ప్రియజిత్ అకాల మరణం బెంగాల్ క్రికెట్ సమాజాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. ప్రియజిత్ ఘోష్‌కు క్రికెట్ అంటే చాలా ఇష్టం. రంజీ ట్రోఫీలో బెంగాల్ తరపున ఆడాలని, తరువాత భారత జట్టులోకి రావాలని కలలు కనేవారు. 2018-19 సీజన్‌లో క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ బెంగాల్ నిర్వహించిన అండర్-16 ఇంటర్-డిస్ట్రిక్ట్ టోర్నమెంట్‌లో అత్యధిక పరుగులు చేసి గుర్తింపు పొందారు. యువక్రికెటర్ ప్రియజిత్ ఘోష్ ఆకస్మిక మరణం అలాగే ఇటీవల కాలంలో ఇలాంటి అనేక ఘటనలు యువకులలో గుండెపోటు పెరగడం పట్ల ఆందోళన కలిగిస్తున్నాయి. ఈ మరణాలు అధిక వ్యాయామంతో గుండెపై పడే ఒత్తిడి, అప్పటికే ఉన్న ఆరోగ్య సమస్యలు,ఇతర కారణాల వల్ల సంభవిస్తున్నాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. వ్యాయామం చేసే ముందు వైద్య సలహా తీసుకోవడం, శరీరానికి తగినంత విశ్రాంతి ఇవ్వడం చాలా ముఖ్యం అని డాక్టర్లు సూచిస్తున్నారు.

# ఇంట్లోకి వరద వస్తే... గంగమ్మ వచ్చిందని పూజించిన పోలీస్ ఆఫీసర్..



హైదరాబాద్ పెన్ పవర్: మాములుగా ఇంట్లోకి వరద వచ్చిందంటే ఎంత కంగారు పోతాం..? ఇంట్లో సామాన్లన్నీ మునిగిపోయి, ఇల్లంతా వరద నీటితో నిండిపోయి పరిస్థితి గందరగోళంగా తయారవుతుంది. కానీ.. ఓ పోలీస్ ఆఫీసర్ మాత్రం ఇంట్లోకి వరద వస్తే.. గంగమ్మ తల్లి ఇంట్లోకి వచ్చిందని పూజలు చేశారు. యూపీలో జరిగిన ఈ ఘటనకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి.. ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో చంద్రదీప్ అనే పోలీస్ ఆఫీసర్ తన ఇంట్లోకి ప్రవేశించిన వరద నీటికి పూజలు చేశారు. పోలీస్ ఆఫీసర్ వరద నీటికి పాలు, పూలు అర్పించి పూజలు చేస్తున్న వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. యూపీ సహా ఉత్తర భారతదేశంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు చాలా ప్రాంతాలు జలదిగ్బంధంలో చిక్కుకుపోయాయి. ఈ క్రమంలో యూపీలోని ప్రయాగ్ రాజ్ లో చంద్రదీప్ అనే పోలీస్ ఆఫీసర్ ఇంట్లోకి వచ్చిన వరద నీటికి పూజ చేస్తున్న వీడియో ఇన్ స్టాగ్రామ్ లో పోస్ట్ చేశారు. వరద నీటిలో ఈత కొడుతూ జై గంగా మైయా కి అంటూ నినాదాలు చేస్తున్న వీడియో నెట్టింట వైరల్ గా మారింది.ఇవాళ ఉదయం డ్యూటీకి బయలుదేరుతుండగా గంగమ్మ తల్లి మా ఇంటికి వచ్చిందని.. ఇంటి గుమ్మం దగ్గర గంగా మాతను పూజించి ఆశీస్సులు పొందానని క్యాప్షన్ తో వీడియోను షేర్ చేశారు చంద్రదీప్. చంద్రదీప్ ఇన్‌స్టాగ్రామ్ బయో ప్రకారం, అతను యూపీ పోలీస్ స్విమ్మింగ్ ఛాంపియన్ అని తెలుస్తోంది. యూపీ పోలీస్ ఛాంపియన్ స్విమ్మర్, నేషనల్ స్విమ్మర్ అని తన బయో ద్వారా తెలుస్తోంది.

# ఫ్రెండ్ షిప్ డే సాక్షిగా ఘోరం.. బెస్ట్ ఫ్రెండ్ ప్రాణం తీసిన వివాహేతర సంబంధం



హైదరాబాద్ పెన్ పవర్: ములుగు మండల కేంద్రంలో సంచలనం సృష్టించిన ఐకేపీ కంప్యూటర్?ఆపరేటర్?హత్య కేసును పోలీసులు చేధించారు. శనివారం సీఐ మహేందర్ రెడ్డి, ఎస్ఐ విజయకుమార్ మీడియాకు వివరాలు వెల్లడించారు. ములుగు గ్రామానికి చెందిన తీగుళ్ల నెహ్రూ (35), వర్గల్ మండలం మజీద్ పల్లి గ్రామానికి చెందిన గమిలిపురం మహేశ్ ఇద్దరూ స్నేహితులు. వీరి మధ్య తరచుగా చిట్?ఫండ్?డబ్బుల లావాదేవీలు జరిగేవి. ఈ క్రమంలో మహేశ్??కు కొండపాక సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ లో పీఈటీగా పనిచేస్తున్న నిషారాణితో వివాహేతర సంబంధం ఏర్పడింది. ఇటీవల చిట్?ఫండ్? కమిషన్?డబ్బుల విషయంలో ఇద్దరి మధ్య విబేధాలు ఏర్పడడంతో మహేశ్?ఈ నెల 28న నిషారాణి వద్ద ఉన్న బంగారాన్ని మైక్రో ఫైనాన్స్ లిమిటెడ్ వర్గల్ బ్రాంచ్ వద్ద తాకట్టు పెట్టి రూ.58,600 రుణం తీసుకున్నాడు. ఆ డబ్బును అప్పులు కట్టడానికి వినియోగించుకున్నట్టు చెప్పినా ఆమె నమ్మలేదు. నెహ్రూను మధ్య వర్తిగా తీసుకురమ్మని చెప్పింది. ఈ క్రమంలో మహేశ్ అతడిని తీసుకొని నిషారాణి ఇంటికి వెళ్లగా అక్కడ నెహ్రూ ఆమె గురించి అసభ్యకరంగా మాట్లాడడంతో మహేశ్?కోపంతో అతడిపై దాడి చేశాడు.

ఇంట్లో ఉన్న వైర్?ను మెడకు చుట్టి చంపేశాడు. తర్వాత నిషారాణి తండ్రి కొమురయ్య సాయంతో డెడ్?బాడీని కారులో మద్దూరు మండలం గాగిల్లపూర్?లో ఉన్న పొలానికి తీసుకెళ్లి దాచిపెట్టారు. తర్వాత బాడీకి రాళ్లను కట్టి పెద్ద చెరువులో పడేశారు. అనంతరం ఉబ్బని వినయ్ ఫోన్ నుంచి నెహ్రూ భార్యకు ఫేక్ కాల్ చేసి అన్న రేపు వస్తాడని చెప్పాడు. మరునాడు మహేశ్ వెళ్లి అతడి భార్యకు రూ.15000 చిట్టి డబ్బులను ఇచ్చి

నెహ్రూ బాగానే ఉన్నట్లు నమ్మించడానికి ప్రయత్నించారు. మహేశ్?ఫోన్?ను కొండపోచమ్మ కెనాల్?లో పడేసి ట్రేస్?కాకుండా జాగ్రత్త పడ్డారు. ప్రధాన నిందితుడైన గమిలిపురం మహేశ్, సహా నిందితులు నిషా రాణి, ఉబ్బని వినయ్, నారదాసు కొమురయ్యను అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు.

# మళ్లీ భూకంపం.. బద్దలైన అగ్నిపర్వతం.. సునామీ హెచ్చరికలు



హైదరాబాద్ పెన్ పవర్: రష్యాలో ప్రకృతి మరోసారి తన ప్రతాపాన్ని చూపించింది. ఆదివారం ఉదయం కురిల్ దీవుల ప్రాంతంలో 7.0 తీవ్రతతో భారీ భూకంపం సంభవించింది. ఈ విషయం జపాన్ వాతావరణ శాఖ , యునైటెడ్ స్టేట్స్ జియోలాజికల్ సర్వే ద్వారా నిర్ధారించబడింది. భూకంపం తర్వాత రష్యా అత్యవసర సేవల మంత్రిత్వ శాఖ పలు తీర ప్రాంతాలకు సునామీ హెచ్చరికలు జారీ చేసింది, దీంతో ఆయా ప్రాంతాల్లో భయాందోళనలు నెలకొన్నాయి.

**భూకంపం ప్రభావం , కమ్చట్కాలో అగ్నిపర్వత విస్ఫోటనం**

భూకంపం ధాటికి పలు నగరాల్లో భవనాలు ఊగిపోవడంతో ప్రజలు భయంతో ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. ఇప్పటివరకు ప్రాణ నష్టం లేదా ఆస్తి నష్టం గురించి ఎటువంటి సమాచారం లేదు, కానీ ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. ఈ భూకంపం ప్రభావంతో, కమ్చట్కా ద్వీపకల్పంలోని క్రాషెన్నినికోవ్ అగ్నిపర్వతం శనివారం అర్ధరాత్రి బద్దలైంది. దాదాపు 600 సంవత్సరాల తర్వాత ఈ అగ్నిపర్వతం తిరిగి చురుకుగా మారింది. విస్ఫోటనం కారణంగా దాదాపు 6,000 మీటర్ల ఎత్తు వరకు బూడిద ఎగసిపడింది. ఇది అక్కడి వాతావరణాన్ని తీవ్రంగా ప్రభావితం చేసే ప్రమాదాన్ని సూచిస్తోంది.

**మరో అగ్నిపర్వతం కూడా చురుకుగా మారింది**

క్రాషెన్నినికోవ్ తో పాటు, అదే కమ్చట్కా ద్వీపకల్పంలో ఉన్న మరో అత్యంత చురుకైన అగ్నిపర్వతం క్ల్యూచెస్కీ కూడా బద్దలైందని సమాచారం. ఈ రెండు అగ్నిపర్వతాల విస్ఫోటనం వలన రష్యాలోని ఈ ప్రాంతం , అక్కడి వాతావరణం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొనే అవకాశం ఉంది. గతంలో కూడా, ఇదే కమ్చట్కా ప్రాంతంలో 8.8 తీవ్రతతో భారీ భూకంపం సంభవించి, రష్యా, జపాన్ మరియు ఉత్తర పసిఫిక్ తీర ప్రాంతాలపై సునామీ రూపంలో తీవ్ర ప్రభావం చూపింది. నిపుణుల ప్రకారం, 2011 తర్వాత పసిఫిక్ ప్రాంతంలో నమోదైన అత్యంత తీవ్రమైన భూకంపం ఇది.

**ప్రజలకు హెచ్చరికలు**

రష్యా, జపాన్ తీర ప్రాంతాల్లో నివసించే ప్రజలు తక్షణమే ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, సునామీ హెచ్చరికలను తీవ్రంగా పరిగణించాలని అధికారులు సూచిస్తున్నారు. భవిష్యత్తులో మరిన్ని భూ ప్రకంపనలు సంభవించే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండటమే శ్రేయస్కరం.

సారాంశంగా, రష్యాలో భూకంపం , రెండు అగ్నిపర్వతాల విస్ఫోటనం ఒకేసారి సంభవించడంతో ప్రజలు భయాందోళనలో ఉన్నారు. ఈ విపత్కర పరిస్థితులు అక్కడి ప్రజల జీవితాలను..వాతావరణాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో, అధికారిక హెచ్చరికలను పాటించడం చాలా ముఖ్యం.

# పదవి నుంచి తొలగించినా.. బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు



హైదరాబాద్ పెన్ పవర్: తెలంగాణలో రాజకీయ వేడి నిత్యం పెరుగుతూనే ఉంది. ఈ తరుణంలో కేంద్ర హెూమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు మరింత చర్చనీయాంశంగా మారాయి. చొప్పదండి నియోజకవర్గంలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన తనపై వస్తున్న ఆరోపణలకు ఘాటుగా స్పందించారు.

**"పదవి మారినా నేను మారను"**

"కేంద్ర మంత్రిగా ఉన్నా లేకున్నా నేను మారను. నేను ప్రజల మనిషిని. నాపై వచ్చే అవాస్తవాలను ప్రచారం చేయొద్దని కోరుతున్నా" అంటూ బండి సంజయ్ స్పష్టంగా చెప్పారు. ఇటీవల సామాజిక మాధ్యమాల్లో తనను మంత్రి పదవి నుంచి తొలగించారని, తానే రాజీనామా చేశానంటూ జరుగుతున్న ప్రచారాలపై ఆయన తీవ్రంగా స్పందించారు. అవన్నీ అవాస్తవాలేనని ఖండించారు.

**"పదవి కోరి కాదు.. పార్టీ ఆహ్వానం ఇచ్చి ఇచ్చింది"**

బండి సంజయ్ మాట్లాడుతూ "నాకు మంత్రిత్వం కావాలని ఎప్పుడూ కోరలేదు. పార్టీ ఆహ్వానం ఇచ్చి నాకు బాధ్యతలు అప్పగించింది. భవిష్యత్తులో పార్టీ అవసరమైతే ఎక్కడైనా పనిచేయడానికి సిద్ధంగా ఉన్నా" అన్నారు. తనను టార్గెట్ చేస్తూ కొంతమంది పని లేని వారు విమర్శలు చేస్తున్నారని, కానీ తాను ఎప్పుడూ ప్రజల కోసమే పనిచేస్తానని హామీ ఇచ్చారు.

**"రిజర్వేషన్లపై కాంగ్రెస్ కక్షసాధింపు విధానం"**

రాజకీయంగా కీలకమైన రిజర్వేషన్ అంశాన్ని ప్రస్తావిస్తూ, బండి సంజయ్ బీసీ సామాజిక వర్గాలకు అన్యాయం జరుగుతోందని విమర్శించారు. "42 శాతం రిజర్వేషన్ ఒక వర్గానికే ఇస్తే, మిగతా వర్గాల పరిస్థితి ఏమిటి? ముస్లింలకు 10 శాతం ఇచ్చి, అదే సమయంలో బీసీలకు 42 శాతం అంటారా? ఇది వంచన కాదు ఏమిటి?" అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశారు.

**"బీజేపీ లక్ష్యం బీసీల అభ్యున్నతి"**

బండి సంజయ్ మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వమే బీసీలకు మేలు చేయాలన్నదే లక్ష్యంగా పనిచేస్తోందని చెప్పారు. ప్రధాని నరేంద్ర మోదీ కూడా బీసీ వర్గానికి చెందినవాడేనని, ఆయన్ను ప్రధానిగా చేసింది బీజేపీయే అని గుర్తు చేశారు. మోదీ ప్రభుత్వం గత పదకొండు సంవత్సరాల్లో 71 లక్షల కోట్ల రూపాయలు రైతులకు అందించిందని వెల్లడించారు. తనపై విమర్శలు చేస్తున్నవారిపై స్పందిస్తూ " విమర్శలు చేయడం తగదు. నేను ప్రజల కోసం రాజకీయాల్లోకి వచ్చా, ప్రజల కోసమే ఉంటా. ఒక్కొక్కరి లెక్కలు త్వరలో తేలతాయి" అని బండి సంజయ్ హెచ్చరించారు.

బండి సంజయ్ వ్యాఖ్యలు పార్టీ అంతర్గత పరిస్థితులకు, రాష్ట్ర రాజకీయాలకు ప్రాధాన్యతను చాటుతున్నాయి. పదవికి అతీతంగా ప్రజలతో మమేకమైన నాయకుడిగా కొనసాగుతానన్న ఆయన వ్యాఖ్యలు బీజేపీ వర్గాల్లో విశ్వాసాన్ని పెంచనున్నాయి. మరోవైపు, రిజర్వేషన్ అంశంపై బీసీలకు మద్దతుగా తీసుకున్న స్థానం, కాంగ్రెస్ ప్రభుత్వంపై వేసిన విమర్శలు రాజకీయ దిశలో కొత్త చర్చలకు దారి తీశాయి.

# ఉప రాష్ట్రపతిగా బీసీ నేత దక్షిణాది వారికే అవకాశం

హైదరాబాద్ పెన్ పవర్:ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్ ఖడ్ రాజీనామా తర్వాత తదుపరి ఆ బాధ్యతలు స్వీకరించే నేత ఎవరు? అన్న చర్చ ఉత్కంఠకు దారితీస్తోంది. పార్లమెంటు ఉభయ సభల్లో ఎన్డీఏ కూటమికి సంపూర్ణ మెజార్టీ ఉండటంతో కాబోయే ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా బీజేపీ నేతను ఎంపిక చేయొచ్చని ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలో కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, రాజ్ నాథ్ సింగ్ తోపాటు బిహార్ కు చెందిన పలువురు నేతల పేర్లు ప్రచారంలోకి వచ్చాయి. ఇక ఇదే సమయంలో బీజేపీ జాతీయ అధ్యక్ష పదవిని కూడా త్వరలో భర్తీ చేయనుండటం, బీజేపీ అధ్యక్ష పదవిని మహిళకు కేటాయించొచ్చన్న ఊహాగానాలతో ఉప రాష్ట్రపతి అభ్యర్థి ఎంపిక ఆసక్తికరంగా మారుతోంది.

ప్రస్తుతం ఉన్న సామాజిక సమీకరణల దృష్ట్యా ఉప రాష్ట్రపతిగా బీసీ నేతను ఎంపిక చేయొచ్చని తాజాగా గుసగుసలు వినిపిస్తున్నాయి. అదీ దక్షిణాది ప్రాంతానికి చెందిన బీసీలకు అవకాశం ఇవ్వాలని సంఘ్ పరివార్ ప్రతిపాదిస్తోందని అంటున్నారు. రాజీనామా చేసిన ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్ ఖడ్ ఓబీసీ వర్గానికి చెందిన వారు. అదేవిధంగా రాష్ట్రపతిగా ఆదివాసీ బిడ్డ ద్రౌపది ముర్ము ఉన్నారు. అదేవిధంగా బీజేపీ అధికారంలోకి వచ్చాక ఒక ఎస్సీ, ఒక ఎస్టీని రాష్ట్రపతి చేసింది. ఉప రాష్ట్రపతి పదవిని గతంలో ఒకసారి అగ్రవర్ణాలకు కేటాయించగా, రెండోసారి బీసీ వర్గానికి చెందిన జగదీష్ ధన్ ఖర్ కు కేటాయించిన విషయం తెలిసిందే. ఈ పరిస్థితుల్లో బీసీ రాజీనామా చేసిన ఉప రాష్ట్రపతి పదవిని మళ్లీ అదే వర్గానికి కేటాయించడం సముచితమంటూ బీజేపీలో అంతర్గతంగా చర్చ జరుగుతోంది.

ఇక ఉప రాష్ట్రపతి అంటే ఐదేళ్ల తర్వాత రాజకీయ విరామం తీసుకోవాల్సిందేనన్న భావనతో కేంద్రంలో కీలకంగా వ్యవహరిస్తున్న మంత్రులు వెనక్కి తగ్గుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. గతంలో కూడా కేంద్ర మంత్రి వర్గంలో చక్రం తిప్పిన వెంకయ్య నాయుడును ఉప రాష్ట్రపతిని చేశారు. ఐదేళ్ల పదవీకాలం తర్వాత ఆయనను రాష్ట్రపతిగా ప్రమోట్ చేయలేదు. దీంతో ఆయన రాజకీయంగా విశ్రాంతి తీసుకోవాల్సి వచ్చిందని గుర్తు చేస్తున్నారు. ఈ కారణంతోనే జేపీ నడ్డా, రాజనాథ్ సింగ్ వంటి వారు ఉప రాష్ట్రపతి పదవిపై సముఖత వ్యక్తం చేయడం లేదని అంటున్నారు.

దీంతో ఉప రాష్ట్రపతి పదవికి తగిన బీసీ నాయకుడి ఎంపిక కోసం బీజేపీ పెద్దలు జల్లెడ పడుతున్నట్లు చెబుతున్నారు. దక్షిణాదికి చెందిన బీసీ నేతను ఎంపిక చేయాలని భావిస్తుండటంతో హరియాణా మాజీ గవర్నర్ దత్తాత్రేయ పేరు తెరపైకి వచ్చింది. ఆయన గవర్నర్ గిరీ గత నెలలోనే ముగిసింది. ఆయన స్థానంలో బీజేపీ అషిమ్ కుమార్ ఘోష్‌ను నియమించింది. దీంతో ప్రస్తుతం దత్తాత్రేయ ఏ పదవీ లేకుండా ఖాళీగా ఉన్నారు. దత్తాత్రేయను ఉప రాష్ట్రపతి చేస్తే ఏకగ్రీవం అయ్యేలా సహకరిస్తామని ఇప్పటికే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. దీంతో దత్తాత్రేయ పేరు ప్రముఖంగా చర్చకు వస్తోంది. అన్నిపార్టీలతో సత్సంబంధాలు ఉన్న దత్తాత్రేయకు సౌమ్యుడిగా గుర్తింపు ఉంది. అదే సమయంలో గవర్నర్ గా, కేంద్ర మంత్రిగా పనిచేసిన అనుభవం కూడా ఆయనకు కలిసివస్తోందని అంటున్నారు. అంతేకాకుండా బీజేపీ, సంఘ్‌తో దత్తాత్రేయకు చాలాకాలంగా అనుబంధం ఉంది. ఈ పరిస్థితుల్లో ఉప రాష్ట్రపతి పదవికి దత్తాత్రేయ తగిన వారు అన్న ప్రచారం వినిపిస్తోంది.

# రసవత్తరంగా ఓవల్ టెస్ట్.. టీమిండియాకు అడ్డుకున్న రూట్, బ్రూక్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఓవల్ వేదికగా ఇండియా, ఇంగ్లాండ్ మధ్య జరుగుతున్న ఐదో టెస్టు రసవత్తరంగా జరుగుతోంది. రెండు జట్లు విజయం కోసం తీవ్రంగా శ్రమిస్తున్నాయి. నాలుగో రోజు తొలి సెషన్ లలో ఇంగ్లాండ్ 114 పరుగులు రాబడితే టీమిండియా రెండు వికెట్లు పడగొట్టింది. దీంతో రెండో సెషన్ ఇరు జట్లకు అత్యంత కీలకంగా మారింది. 374 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఇంగ్లాండ్ నాలుగో రోజు లంచ్ సమయానికి 3 వికెట్ల నష్టానికి 164 పరుగులు చేసింది. క్రీజ్ లో రూట్ (23), బ్రూక్ (38) ఉన్నారు. ఇండియా గెలవాలంటే 7 వికెట్లు తీయాలి. మరోవైపు ఇంగ్లాండ్ విజయానికి 210 పరుగులు అవసరం. వికెట్ నష్టానికి 50 పరుగులతో నాలుగో రోజు ఆట ప్రారంభించిన ఇంగ్లాండ్ తొలి అరగంట సేపు వికెట్ కోల్పోకుండా జాగ్రత్తగా ఆడింది. పోప్, డకెట్ కలిసి ఇన్నింగ్స్ ను ముందుకు తీసుకెళ్లారు. ఈ క్రమంలో డకెట్ తన హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. లక్ష్యం వైపుగా దూసుకెళ్తున్న ఇంగ్లాండ్ కు ప్రసాద్ కృష్ణ బిగ్ షాక్ ఇచ్చాడు. డకెట్ (54) ను ఔట్ చేసి టీమిండియాకు రెండో వికెట్ అందించాడు. కాసేపటికే కెప్టెన్ పోప్ (27) ను సిరాజ్ పెవిలియన్ కు పంపాడు. దీంతో 106 పరుగుల వద్ద ఇంగ్లాండ్ మూడో వికెట్ కోల్పోయి కష్టాల్లో పడినట్టు కనిపించింది. ఈ దశలో ఇంగ్లాండ్ ను రూట్, బ్రూక్ భాగస్వామ్యం నిలబెట్టింది. ఒక ఎండ్ లో రూట్ ఆచితూచి ఆడుతుంటే మరో ఎండ్ లో బ్రూక్ భారత బౌలర్లపై ఎదురు దాడికి దిగాడు. దీంతో వేగంగా పరుగులు వచ్చాయి. ప్రసిద్ బౌలింగ్ లో బ్రూక్ ఇచ్చిన క్యాచ్ సిరాజ్ బౌండరీ దగ్గర విడిచిపెట్టడంతో ఇంగ్లాండ్ ఊపిరి పీల్చుకుంది. ఇద్దరూ మరో వికెట్ పడకుండా తొలి సెషన్ ముగించారు. భారత బౌలర్లలో సిరాజ్ కు రెండు వికెట్లు దక్కాయి. ప్రసిద్ కృష్ణ ఒక వికెట్ తీసుకున్నాడు. తొలి ఇన్నింగ్స్ లో ఇండియా 224 పరుగులకు ఆలౌట్ అయితే.. ఇంగ్లాండ్ 247 పరుగులు చేసింది. రెండో ఇన్నింగ్స్ లో ఇండియా 396 పరుగులకు ఆలౌట్ అయింది.

# ఇలా షాక్ ఇచ్చావేంటి హిట్ మ్యాన్: రూ.2.46 కోట్ల వాచ్ ధరించిన రోహిత్ శర్మ





**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా మాజీ టెస్ట్ కెప్టెన్ రోహిత్ శర్మ ఓవల్ టెస్ట్ చూడడానికి వచ్చి ఫ్యాన్స్ ను సర్ ప్రైజ్ చేసిన సంగతి తెలిసిందే. శనివారం (ఆగస్టు 2) ఉదయం లండన్‌లోని ది ఓవల్‌లో కనిపించిన రోహిత్ మూడో రోజు ఆటకు హాజరయ్యాడు. చాలా సింపుల్ డ్రెస్ వేసుకొని.. కూలింగ్ గ్లాస్ పెట్టుకొని రిలాక్స్‌గా మ్యాచ్ ఎంజాయ్ చేస్తూ కనిపించాడు. గ్రౌండ్ లో ఉన్న ప్రేక్షకులు హిట్ మ్యాన్ కు చప్పట్లు కొడుతూ ఆహ్వానించారు. జైశ్వాల్ సెంచరీ కొట్టిన తర్వాత చప్పట్లు కొడుతూ భారత యువ జట్టును ఎంకరేజ్ చేస్తూ కనిపించాడు. ఓవల్ టెస్టుకు రోహిత్ శర్మ రావడం ఒక విశేషమైతే.. హిట్ మ్యాన్ తన చేతికి పెట్టుకున్న వాచ్ మరొక విశేషం. సెలెబ్రిటీలు భారీ వస్తువులను కొనడం.. ధరించడం చాలా కామన్. కానీ రోహిత్ శర్మ వాచ్ ఖరీదు నోరెళ్లబెట్టేలా చేస్తోంది. ఓవల్ టెస్టుకు రోహిత్ శర్మ టైటానియం వాచ్ ధరించాడు. దీని ధర అక్షరాలా 2.46 కోట్లు కావడం ఆశ్చర్యానికి గురి చేస్తోంది. ఏదైనా హిట్ మ్యాన్ తన వాచ్ తో ఒక్కసారిగా అందరినీ షాక్ కు గురి చేశాడు. టెస్ట్ క్రికెట్ కు రిటైర్మెంట్ ప్రకటించిన రోహిత్ శర్మ ప్రస్తుతం వన్డేల్లో మాత్రమే ఆడుతున్నాడు.
స్వదేశంలో న్యూజిలాండ్ తో మూడు మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ క్లీన్ స్వీప్ కావడం.. ఆ తర్వాత ఆస్ట్రేలియాతో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ 1-3 తేడాతో కోల్పోవడం హిట్ మ్యాన్ టెస్ట్ కెరీర్ పై తీవ్ర ప్రభావం చూపించింది. దీనికి తోడు బ్యాటింగ్ లో పేలవ ఫామ్ అతని రిటైర్మెంట్ కు కారణమైంది. రోహిత్‌శర్మ టెస్ట్ క్రికెట్ లో 67 టెస్టుల్లో 4,301 పరుగులు చేశాడు. వీటిలో 12 సెంచరీలు 18 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఇప్పటికే టీ20 ఫార్మాట్ కు రిటైర్మెంట్ ప్రకటించిన రోహిత్.. ఇకపై కేవలం వన్డే క్రికెట్ మాత్రమే ఆడనున్నాడు.
ప్రస్తుతం జరుగుతున్న మ్యాచ్ విషయానికి వస్తే 374 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఇంగ్లాండ్ నాలుగో రోజు లంచ్ సమయానికి 3 వికెట్ల నష్టానికి 164 పరుగులు చేసింది. క్రీజ్ లో రూట్ (23), బ్రూక్ (38) ఉన్నారు. ఇండియా గెలవాలంటే 7 వికెట్లు తీయాలి. మరోవైపు ఇంగ్లాండ్ విజయానికి 210 పరుగులు అవసరం. నాలుగో రోజు తొలి సెషన్ లలో ఇంగ్లాండ్ 114 పరుగులు రాబడితే టీమిండియా రెండు వికెట్లు పడగొట్టింది.

# సచిన్, కోహ్లిలలో ఎవరు బెస్ట్.. డివిలియర్స్ సమాధానమిదే!



**హైదరాబాద్ పెన్ పవర్:** క్రికెట్ గాడ్ సచిన్ టెండూల్కర్, రన్ మెషీన్ విరాట్ కోహ్లీ టీమిండియా తరపున బ్యాటింగ్ రికార్డులన్నీ తమ పేరిట లిఖించుకున్నారు. అప్పటి తరంలో సచిన్ ప్రత్యర్థులకు చుక్కలు చూపించేవాడు. ఇప్పుడు కింగ్ కోహ్లీ క్రీజ్ లో ఉంటే ఎదురుగా ఎలాంటి జట్టు ఉన్నా బెంబేలిత్తిస్తాడు. రెండు దశాబ్దాలుగా సచిన్ బౌలర్లపై ఆధిపత్యం చూపిస్తే.. మోడ్రన్ క్రికెట్ లో విరాట్ కోహ్లీ బ్యాటింగ్ కు ఐకాన్ గా మారాడు. ఈ ఇద్దరిలో ఎవరు గ్రేట్ అనే విషయం చెప్పడం కష్టం. అయితే ఇదే ప్రశ్న సౌతాఫ్రికా దిగ్గజ బ్యాటర్, మిస్టర్ 360 ఏబీ డివిలియర్స్ కు ఎదురైంది. వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ ఫైనల్ తర్వాత శుభంకర్ మిశ్రా పాడ్‌కాస్ట్ లో మాట్లాడుతూ తన అభిప్రాయాన్ని చెప్పాడు. డివిలియర్స్ మాట్లాడుతూ.. "నాకు సచిన్ అంటే చాలా గౌరవం ఉంది. ఎంత ఎదిగినా ఒదిగి ఉంటాడు. విరాట్ నాకు ఫ్రెండ్. ఇద్దరు రెండు జెనరేషన్స్ కు చెందినవారు. వారిద్దరిని పోల్చడం సరికాదు. కాబట్టి చెప్పడం చాలా కష్టం. విరాట్ అన్ని ఫార్మాట్లలో గొప్ప ఆటగాడని నేను అనుకుంటున్నాను. సచిన్ లాంగ్ ఫార్మాట్‌లో గ్రేట్". అని డివిలియర్స్ అన్నాడు.
తాజాగా ముగిసిన వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ లీగ్ లో డివిలియర్స్ తన విశ్వ రూపాన్ని చూపించాడు. పాకిస్థాన్ తో జరిగిన ఫైనల్లో 60 బంతుల్లోనే 7 సిక్సర్లు, 12 ఫోర్లతో 120 పరుగులు చేసి పాకిస్థాన్ కు చుక్కలు చూపించాడు. కేవలం ఆరు ఇన్నింగ్స్‌లలో 431 పరుగులు చేసి టోర్నీ టాప్ స్కోరర్ గా నిలిచాడు. డివిలియర్స్ యావరేజ్ 143.67 కాగా.. స్ట్రైక్ రేట్ 221.03 ఉండడం విశేషం. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్, ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డులు డివిలియర్స్ కే లభించాయి.
2018, ఫిబ్రవరిలో సౌతాఫ్రికా తరపున చివరి అంతర్జాతీయ వన్డే మ్యాచ్ ఆడిన ఏబీడీ.. అదే ఏడాది ఏప్రిల్‌లో ఆస్ట్రేలియాతో జరిగిన టెస్ట్ సిరీస్‌లో ప్రొటీస్ జట్టుకు ఆఖరుసారి ప్రాతినిధ్యం వహించాడు. ఐపీఎల్‌లో డివిలియర్స్ 5 వేలకు పైగా పరుగులు చేయడం విశేషం. ఇక అంతర్జాతీయ క్రికెట్ విషయానికొస్తే.. 114 టెస్టుల్లో 8,765 రన్స్, వన్డేల్లో 228 మ్యాచ్‌లు ఆడి 9,577 పరుగులు చేశాడు. ఇక టీ20 ల్లో 78 మ్యాచుల్లో 1,672 పరుగులు చేశాడు.


# తమన్నా పెళ్లి.. అతడు ఎవరో తెలుసా?

ఒక రోజు క్రికెటర్ తో .. మరో రోజు సహనటుడితో.. ఇంకోరోజు డాక్టర్- బిజినెస్‌మేన్‌తో... ఇకపైనా ఎవరితో ముడిపెడతారో తెలీదు! మొత్తానికి తమన్నా ఎవరో ఒకరిని పెళ్లాడేయబోతోందనే పుకార్లు ఇప్పటికీ ఆగడం లేదు. తమన్నా భాటియా- విజయ్ వర్మ ప్రేమాయణం, జంట షికార్ల గురించి చాలా కాలం పాటు ప్రచారం సాగింది. కానీ ఈ జంట బ్రేకప్ అవ్వడం అభిమానులకు షాకిచ్చింది. ఇది ఊహించనిది. కానీ కాలంతో పాటే గతించిపోయే శాశ్వత నిజం.

**నిప్పు లేదు పొగ లేదు అయినా..**

అయితే తమన్నాను ఇప్పటికీ మీడియాలు వదిలి పెట్టడం లేదు. మిల్కీ వైట్ బ్యూటీకి ఇంట్లోవాళ్లు పెళ్లి సంబంధాలు వెతుకుతున్నారంటూ నెటిజనుల్లో నిరంతరం ప్రచారం సాగుతూనే ఉంది. కథానాయికల విషయంలో ఇలాంటి ప్రచారం సహజమే అనుకున్నా, నిప్పు లేదా పొగ ఈ రెండిటిలో ఏ ఒక్కటీ లేకపోయినా ఇలాంటివి ఎలా పుట్టిస్తున్నారో ఎవరికీ అర్థం కాని గందరగోళాన్ని సృష్టిస్తోంది.

**పాకిస్తానీ క్రికెటర్ ని కలిసాను:**



ఒకానొక సందర్భంలో తమన్నా మాట్లాడుతూ.. తనపై సాగుతున్న తప్పుడు ప్రచారాన్ని తట్టుకోలేకపోయానని అన్నారు. ఒకసారి పాకిస్తాన్ క్రికెటర్ అబ్దుల్ రజాక్ తో ముడిపెట్టారని కూడా ఆవేదన చెందారు. అబ్దుల్ రజాక్ నేను ఓ ఆభరణాల దుకాణం ఓపెనింగులో కలిసాం. ఆ షాప్ పేరేమిటో తెలీదు కానీ, అతడిని నేను కలిసాను అని నెటిజనులు రాసారు. రజాక్ ని పెళ్లాడుతున్నానని కూడా ప్రచారం చేసారు.



మీతా రఘునాథ్ తన తాజా చిత్రంలో సహజంగా మరియు తాజాగా ఉంచారు

**నా భర్త నేను షాపింగ్‌లో..**

ఓ పాడ్ కాస్ట్ లో ఈ విచిత్రమైన ప్రచారం గురించి ప్రస్థావిస్తూ తమన్నా కొంత ఇబ్బందికరంగా ఫీలైంది. సహ నటుడు, డాక్టర్ లేదా క్రికెటర్ తో నన్ను ఎవరో ఒకరితో ముడి వేస్తారు. నేను నా భర్త షాపింగ్ లో ఉన్నామనే భావన తెచ్చేస్తారు. ప్రేమలో ఉండటం అనే ఆలోచన నాకు చాలా ఇష్టమే అయినా కానీ, నా వ్యక్తిగత జీవితం విషయానికి వస్తే నేను నిరాధారమైన వార్తలను అంగీకరించను. నేను ప్రస్తుతం ఒంటరిగా సంతోషంగా ఉన్నాను. నా తల్లిదండ్రులు వరుడి కోసం వెతుకులాటలో లేరు..! అని కూడా తమన్నా తనపై తప్పుడు ప్రచారాన్ని ఖండించారు.

**ప్రస్తుతం ఒంటరిని...**

నేను ప్రస్తుతం ఒంటరిగా ఉన్నాను.. ఒకవేళ ప్రేమలో పడ్డాను అంటే అది కేవలం సినిమాలతో మాత్రమే. నిరంతరం సినిమాల్లో నటించేందుకు వెతుకుతూనే ఉంటాను. అసలు ఈ ఊహాగానాలు ఎక్కడి నుంచి పుట్టుకొస్తాయో కానీ ఒక్కటీ నిజం కాదు. నేను నా మార్గంలో వెళుతున్నాను. ఒకవేళ గౌరవనీయమైన వివాహవ్యవస్థలోకి అడుగుపెడితే కచ్చితంగా అందరికీ చెబుతాను. నాపై తప్పుడు కథనాలు రాయడం అగౌరవం అని కూడా తమన్నా నాటి పాడ్ కాస్ట్ లో వ్యాఖ్యానించారు.

**వరుస చిత్రాలతో బిజీ..**

కెరీర్ మ్యాటర్ కి వస్తే.. తమన్నా ఇటీవల ఓదెలా 2 చిత్రంతో అభిమానులను అలరించింది. యాక్షన్ హీరో అజయ్ దేవగన్ సరసన - రైడ్ 2 - లోను నటించింది.

ప్రస్తుతం వరుస చిత్రాలతో మిల్కీ బిజీ బిజీగా ఉంది. బాలీవుడ్ లో రోహిత్ శెట్టి తెరకెక్కిస్తున్న భారీ యాక్షన్ చిత్రంలో నటిస్తున్న తమన్నా, - వి-వాన్- ఫోర్స్ ఆఫ్ ది ఫారెస్ట్ - అనే చిత్రంలోను నటిస్తోంది. అడవి నేపథ్యంలో రూపొందుతున్న - రేంజర్ - లో అజయ్ దేవగన్ సరసన తమన్నా ఆడిపాడనుంది. ఈ సినిమాని ఇటీవలే ప్రకటించారు.



Saiee యొక్క ఫ్యాషన్ ఎంపికలు మొత్తం హృదయాన్ని కదిలించేవి

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, And Published at Flat No: F5 C/o M.Ramesh kumar,1st Floor, Prasanthi Appt,Sriram Nagar, Station Road, Bhanugudi, Kakinda, East Godavari -533003, Andhra Pradesh, Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2017/73154, e-mail:penpower9@gmail.com

# సుంకర అంజమ్మ నేత్రదానం





కావలి: పెన్ పవర్-( ఆర్సీ ఇంచార్జ్) ఆగస్టు 3

కావలి పట్టణం రాజీవ్ నగర్ లో నివాసముంటున్న పట్టణ వైసీపీ నాయకులు సుంకర దయాకర్ రెడ్డి తల్లి సుంకర అంజమ్మ ( 82) వృద్ధాప్యంతో మరణించగా, ఆమె చివరి కోరిక మేరకు ఆమె నేత్రాలను కావలి రెడ్ క్రాస్ సహకారంతో దానం చేశారు.ఎల్వి ప్రసాద్ ఐ హాస్పిటల్ టెక్నీషియన్ సునీల్ ఆమె కార్నియాలను సేకరించారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ, తమ తల్లి నేత్ర మరియు అవయవ దానాల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండేదని, 20 సంవత్సరాల క్రితమే కావలి రెడ్ క్రాస్ కు నేత్రదాన ప్రతిజ్ఞ పత్రాన్ని అందజేసిందని పేర్కొన్నారు. కాగా అంతర్జాతీయ అవయవదాన దినోత్సవం రోజున నేత్రదానం చేసే అవకాశం ఆమెకు లభించిందని, ఆమె మరణానంతరం మరో ఇద్దరు కార్నియా అంధులకు చూపు కల్పించడం తమకు సంతోషం కలిగిస్తుందని వివరించారు. జిల్లా రెడ్ క్రాస్ పాలకమండలి సభ్యులు కలికి శ్రీహరిరెడ్డి, కావలి రెడ్ క్రాస్ చైర్మన్ డి రవిప్రకాష్, జూనియర్ రెడ్ క్రాస్ కన్వీనర్ గాదిరెడ్డి హరనాథ్ దయాకర్ రెడ్డికి ప్రశంసాపత్రాన్ని బహుకరించారు. ఇది కావలి రెడ్ క్రాస్ ద్వారా జరిగిన 142వ నేత్రదానమని వారు తెలిపారు.కావలి రెడ్ క్రాస్ నేత్రదాన విభాగం ఇంచార్జి ఇలింద్ర శ్రీవాణి దయాకర్ రెడ్డి కుటుంబసభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. పలువురు వైసీపీ నాయకులు, పూర్వ ఏబీవీపీ కార్యకర్తలు నేత్రదాత సుంకర అంజమ్మ భౌతికకాయానికి నివాళులర్పించారు.

## నాయకులకు కార్యకర్తలకు అండగా మాజీ ఎమ్మెల్యే అన్నా



**మార్కాపురం ఆర్.సి ఇన్చార్జి పెన్ పవర్ అక్టోబర్ 3**

నియోజకవర్గంలో నూతన రాజకీయ వరవడికి గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జి అన్నా వెంకట రాంబాబు నాంది పలుకుతున్నారని మార్కాపురం నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సోషల్ మీడియా ఇన్చార్జి రఫీ ఓ ప్రకటన తెలిపారు.ప్రస్తుత రాజకీయాలకు భిన్నముగా నూతన రాజకీయ వ్యవస్థకి ఆయన ఆదర్శమని అన్నారు. అధికారం లేనప్పటికీ నియోజకవర్గంలో విస్తృస్తాయి పర్యటనలు చేయడం, కులాలకు మతాలకు అతీతంగా ఆత్మీయంగా పలకరించడం ఆయనకు ఎవరు సాటిలేరని పేర్కొన్నారు.

నియోజకవర్గ స్థాయిలో ఏ చిన్న కార్యకర్తకు ఆపద వచ్చిన అండగా ఉండడం ఆయన నైజం అని తెలిపారు. కులాలు మతాలకు అతీతంగా శుభ, అశుభ కార్యక్రమాలలో పాల్గొంటూ అందరి అభిమానం పొందుతున్నారని అన్నారు. నిరంతరం కార్యకర్తలకు, నాయకులకు అందుబాటులో ఉంటూ నియోజకవర్గస్థాయిలో నాయకుడు అంటే ఇలా ఉండాలి అని నియోజకవర్గంలో ప్రతి ఒక్కరు చర్చించుకోవడం అభినందనీయం అని రఫీ తెలిపారు.

## శుభప్రద కమ్యూనిటీ భవనంలో ప్రపంచ స్నేహితుల దినోత్సవం



**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ ఆగష్టు 03**

ప్రపంచ స్నేహితుల దినోత్సవం సందర్భంగా స్థానిక శుభప్రద కమ్యూనిటీ భవనం నందు మహంకాళి వెంకట శేషయ్య ఆధ్వర్యంలో లతన క్లబ్స్, ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ , పెన్షనర్స్ అసోసియేషన్ మిత్రులతో కలిసి ప్రముఖ ఆర్ఎంపీ డాక్టర్ హనుమంతరావు, కొల్లా వెంకయ్య లను మహంకాళి వెంకట శేషయ్య వారి మిత్ర బృందం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన చిరకాల మిత్రులు ఇద్దరినీ ప్రపంచ స్నేహితుల దినోత్సవ సందర్భంగా సన్మానం చేయడం చాలా ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ తహసీల్దార్ రంగనాథం, రిటైర్డ్ లెక్చరర్ డాక్టర్ డాక్టర్ కంచర్ల సుబ్బారావు, ఓరుగంటి ప్రసాద్, రిటైర్డ్ టీచర్ సముద్రాల సుబ్రహ్మణ్యం, ప్రముఖ వ్యాపారవేత్త తాతా శ్రీనివాసులు, గుంజి నాగభూషణం, డాక్టర్ షాకీర్ లు పాల్గొన్నారు.

## భోగినేని కాశీరావు పుట్టినరోజు వేడుకలు

### జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు రాష్ట్ర కమిటీ మెంబర్.....





**సీతారాంపురం పెన్ పవర్ఃఆగస్టు 03.**

జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు రాష్ట్ర కమిటీ మెంబర్ ఉదయగిరి నియోజకవర్గ జనసేన నాయకుడు భోగినేని కాశీరావు పుట్టినరోజు వేడుకలు సీతారామపురం మండల కేంద్రంలో మండల జనసేన నాయకుడు భోగినేని కాశిరత్తయ్య (గాంధీ) ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. వందలాదిమంది కూటమి కార్యకర్తలు నాయకుల మధ్య భారీ కేకు ను కట్ చేసి స్వీట్లు పెట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గంలో పలు సమస్యలు కారణంగా బాధపడుతున్న అనేక మందికి ఆర్థికంగా సహాయపడుతూ భోగినేని కాశీ రావు అండగా ఉంటున్నారని, గ్రామస్థాయి నుండి జనసేన పార్టీ బలోపేతానికి తీవ్ర కృషిచేసి రాష్ట్ర స్థాయిలో మంచి గుర్తింపు పొందిన నాయకుడు బోగినేని కాశీ రావు అని కొనియాడారు. ప్రజాసేవ కోసం రాజకీయాల్లోకి వచ్చి రాజకీయాలకే వన్నె తెచ్చిన గొప్ప నాయకుడు భోగినేని కాశీ రావు అని అన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ వెంగళశెట్టి వెంకటేశ్వర్లు, మాజీ వైస్ ఎంపీపీ సోమనబోయిన రాజశేఖర్, సీనియర్ నాయకులు నేలటూరు జాషువా, షేక్ బాబు, పెద్ద గౌస్, తమ్మిశెట్టి వెంకటరమణయ్య, పసుపులేటి వికాస్ బాబు, నారిశెట్టి అల్లూరయ్య, తోట ఏడుకొండలు, తోట మనోజ్, తోట మాల్యాద్రి, కొత్త జగదీష్, రాజేష్, కిరణ్, జన సైనికులు రమేష్ భాస్కర్, వెంకటేష్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## 20 సూత్రాల పథకం అమలు చైర్మన్ లంకా దినకర్‌ను కలిసిన కొండిశెట్టి వెంకటరమణయ్య



**సి ఎస్ పురం, పెన్ పవర్ ఆగస్టు 3**

ఒంగోలులోని జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో 20 సూత్రాల పథకం అమలు చైర్మన్ లంకా దినకర్ ను కనిగిరి నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి కొండిశెట్టి వెంకటరమణయ్య ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు టీవీ మాధవ్ రాష్ట్ర పర్యటనలో భాగంగా ఆగస్టు 7న జిల్లా లోని బిజెపి నాయకులు మరియు కార్యకర్తలను కలుసుకునుటకు ఒంగోలు పర్యటనకు విచ్చేయుచున్న సందర్భంగా చేపట్టవలసిన ఏర్పాట్లపై చర్చించినట్లు కొండిశెట్టి వెంకట రమణయ్య తెలిపారు.

## ముఖ్యమంత్రి పర్యట నా? సినిమా సెట్టింగ్ గా!

### రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి సైదా

**పొదిలి, పెన్ పవర్, ఆగస్టు 3**

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దర్శిలో జరిపిన పర్యటన సినిమా సెట్టింగ్ ను తలపిస్తోందని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ సైదా తీవ్రంగా విమర్శించారు ఆదివారం నాడు ఆయన పొదిలిలో మాట్లాడుతూ చంద్రబాబు పర్యటనపై విమర్శలు గుప్పించారు వాస్తవానికి చంద్రబాబు దర్శి ప్రాంతంలో జరిపిన రైతు సుఖీభవ పర్యటన కాదని, అది కేవలం రైతు శోక భవ కార్యక్ర మనీ సైదా ఆక్షేపించారు దర్శి లో ముఖ్యమంత్రి జరిపిన పర్యటన రైతుల్లో ఏమాత్రం భరోసా నింపలేదని సైదా అన్నారు 76 లక్షల మంది రైతులకు బ్యాంకు అకౌంట్లో అన్నదాత సుఖీభవ, ప్రధానమంత్రి కిసాన్ నిధులు జమ చేస్తామని చెప్పిన ముఖ్యమంత్రి భారీగా కోతలు విధించి కేవలం 46 లక్షల మందికి మాత్రమే అర్హులుగా తేల్చారని సైదా విమర్శించారు ఇది ప్రభుత్వం చేసిన మోసపూరిత చర్యగా సైదా అభివర్ణించారు ఒక్క ప్రకాశం జిల్లాలోనే ఐదు లక్షల మందికి పైగా చిన్న, సన్న కారు రైతులు ఉండగా, వారిలో కేవలం రెండు లక్షల 65 వేల 317 మంది రైతులకు మాత్రమే రైతు భరోసా నిధులను జమ చేశారని, ఇది ఎంత మేరకు న్యాయమని సైదా ప్రశ్నించారు. అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తన ప్రసంగంలో రైతులకు బుజ్జగింపులు, మోసపూరిత వాగ్దానాలు చేశారే తప్ప, పొగాకు మిర్చి రైతులు గిట్టుబాటు ధరలు లేక రోడ్డు ఎక్కి ఆందోళన చేసిన విషయాలను ప్రస్తావించకపోవడం చంద్రబాబుకు రైతుల పట్ల ఏమాత్రం ప్రేమానురాగాలు ఉన్నాయో ఇట్టే తెలుస్తుంది అన్నారు పక్షమ ప్రాంతానికి సస్యశ్యామలం చేసే వెలుగొండ ప్రాజెక్టు అంశాన్ని కూడా ముఖ్యమంత్రి ప్రస్తావించకపోవడం ఏమిటని సైదా ప్రశ్నించారు రైతులను ఆదుకోవడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా వైఫల్యం చెందాయని సైదా తీవ్రంగా విమర్శించారు.



## సూళ్లూరుపేట లో అట్టహాసంగా ప్రారంభమైన మహాసభలు

### ముఖ్య అతిథిగా పాల్గొన్న సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ




**సూళ్లూరుపేట, పెన్ పవర్, ఆగష్టు 3**

సూళ్లూరుపేటలో భారత కమ్యూనిస్టు పార్టీ తిరుపతి జిల్లా ద్వితీయ మహాసభలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. సీపీఐ కార్యాలయం నుంచి ప్రారంభమైన ర్యాలీ, డప్పులు, భజన బృందాలతో పట్టణ వీధుల్లో ఊరేగింపుగా సాగింది.ఆర్టీసీ బస్టాండ్ వద్ద జరిగిన బహిరంగ సభలో సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నారాయణ మాట్లాడుతూ ఈ మహాసభలు అటు అంతర్జాతీయ ఇస్రో కి ఇటు శ్రీ సిటీ మధ్యన సూళ్లూరుపేట లో జరగడం సంతోషం గా ఉంది అన్నారు. జాతీయ మహాసభలు సెప్టెంబర్ 17న జరుగుతాయని, ఈ మహాసభల ముఖ్య ఉద్దేశం ఈ దేశంలోని దారిద్ర్యాన్ని ఎలా నిర్మూలించాలి, మతసామరస్యాన్ని ఎలా కాపాడాలి, ప్రజాస్వామ్యాన్ని ఎలా కాపాడాలి అని తెలిపారు. మోడీ పాలనలో ప్రజాస్వామ్యం ధ్వంసమవుతోంది. ఎన్నికల కమిషన్ ప్రధాని చెప్పినట్టు పని చేస్తోంది. మతాల మధ్య చిచ్చుపెట్టి దేశాన్ని విడగొట్టే పని చేస్తున్నాడు అని తీవ్రంగా విమర్శించారు. మోడీ దేశపు ప్రతిపక్షాలను లెక్కచేయడు, కానీ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మాటలంటే మాత్రం భయపడతాడు. ఆయనకి బానిసగా మారిపోయాడు అని నారాయణ మండిపడ్డారు.

## అభయ - ది డెస్టినీ ఆఫ్ యూనివర్స్ పుస్తక ఆవిష్కరణ

### పుస్తక రచయిత్రి అనతకు శుభాకాంక్షలు తెలిపిన ఏపీ హైకోర్టు న్యాయవాది సంగమేశ్వర రావు

**మార్కాపురం టౌన్ పెన్ పవర్ ఆగస్టు 3**

ప్రముఖ పుస్తక రచయిత్రి అనిత రాసిన అభయ - ది డెస్టినీ ఆఫ్ యూనివర్స్ పుస్తకావిష్కరణ కార్యక్రమం మార్కాపూర్ పట్టణంలోని స్థానిక నెహ్రూ బజారులో గల తన కార్యాలయంలో ఆదివారం అట్టహాసంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయవాది,ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు తోట సంగమేశ్వర రావు (సంగమ్) హాజరై పుస్తకావిష్కరణ చేశారు.ఈ సందర్భంగా ఏపీ హైకోర్టు న్యాయవాది సంగమేశ్వర రావు మాట్లాడుతూ అభయఅనే పదం ధైర్యానికి,నమ్మకానికి ప్రతీక అని తెలిపారు.కేవలం ఒక వ్యక్తి సొంతానికి మాత్రమే పరిమితం కాక ఇతరులకు కూడా ధైర్యాన్ని నమ్మకాన్ని ఇచ్చేటువంటి పదమని పేర్కొన్నారు.విశ్వం మొత్తానికి అభయపూరితమైనటువంటి స్థితిని చేరుకోవడం విశ్వం యొక్క గమ్యమని సూచించారు. మహిళలు పురోగమన పూర్వక రచనలు చేయడం చాలా అవసరమని, అలా ముందుకు వచ్చిన డాక్టర్ అనిత కి అభినందనలు తెలియజేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో పుస్తక రచయిత అనిత,లెక్చరర్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.




## ఉచిత వైద్య శిబిరం విజయవంతం

**తిరుపతి/పెన్ పవర్/ఆగస్టు 3 :**



శ్రీ వినాయక సాగర్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం స్థానిక కరకంబాడి రోడ్డు మార్గంలోని వినాయక సాగర్ పార్క్ ఆవరణలో జరిగిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. సంకల్ప హాస్పిటల్ డాక్టర్ లావణ్య, వైద్య సిబ్బంది సోమేశ్వరరావులచే జనరల్ చెకప్, భార్గవి డెంటల్ హాస్పిటల్ డాక్టర్ భార్గవి,వైద్య సిబ్బందిచే దంత వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. సుమారు 200 మంది పైగా వాకర్లు ఈ వైద్య శిబిరంలో పాల్గొని ఉచితంగా వైద్య సేవలు పొందారు. వృద్ధాప్యంలో ఉన్న వ్యక్తులు తీసుకోవలసిన ఆహారపు అలవాట్లను గురించి డాక్టర్ లావణ్య, దంత సంబంధిత జాగ్రత్తల గురించి డాక్టర్ భార్గవి ఉదాహరణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు సాంబశివారెడ్డి కృష్ణమూర్తి రామకృష్ణారెడ్డి చంద్రారెడ్డి రామమూర్తి రాజు వెంకట్ రాయల్ సాయి కృష్ణమరాజు చిట్టి బాబు బసవయ్య శివారెడ్డి సుకుమార్ పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.




On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# ఘనంగా టిడిపి నేత పోట్లపూడి రాజేష్ జన్మదిన వేడుకలు





**నాయుడుపేట, పెన్ పవర్, ఆగస్టు 3**

నాయుడుపేట పట్టణంలోని ఎస్ జె జువెలరీస్ అధినేత,తెలుగుదేశం పార్టీ నేత పోట్లపూడి రాజేష్ జన్మదిన వేడుకలు ఆదివారం పట్టణంలోని ఆయన నివాసంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పోట్లపూడి రాజేష్ కేక్ కట్ చేసి పంచిపెట్టారు.అనంతరం పలువురు వ్యాపారులు,మిత్రులు, శ్రేయోభిలాషులు,కుటుంబ సభ్యులు రాజేష్ కు శాలవాలు కప్పి,పూలమాలలు వేసి,జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో,ఆనందంగా జీవించాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో భారతాల సాయిరామ్ కిషోర్, గోనుపల్లి గురుమూర్తి,బల్లి కుమార్,సతీష్,ప్రభాకర్,రామ్ దేవ్,ధరణి,యాసిన్,మణి రాఘవ, ప్రసాద్,కేవల్,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

పెన్ పవర్
నెల్లూరు । తిరుపతి । చిత్తూరు

# సమాజంలో అత్యున్నత గౌరవం గురువుల సొంతం

## ఘనంగా బిటిఏ 25వ వార్షికోత్సవ వేడుకలు

**కావలి పెన్ పవర్ (ఆర్సీ ఇంచార్జ్) ఆగస్టు 3**

సమాజంలో అత్యున్నత గౌరవం గురువుల సొంతమని ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. ఆదివారం కావలి పెన్షనర్స్ భవనం నందు బిటిఎ 25వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి హాజరైనారు. బిటిఎ సంఘం, ఉపాధ్యాయుల గొప్పతనాన్ని చక్కగా వివరించారు. ఉపాధ్యాయులైన వారు జీవితానికి అంకురం వంటి వారని, విద్యార్థుల జీవితాన్ని అత్యుత్తమంగా తీర్చిదిద్దగలవారని కొనియాడారు. గత ప్రభుత్వంలో టీచర్లు జీతాల కోసం ఎదురు చూసేవారని, నేడు 1వ తేదీనే జీతాలు అందుకుంటున్నారని తెలిపారు. టీచర్లకు, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విద్యా శాఖ మంత్రి లోకేష్ నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్టేటి రమేష్ మాట్లాడుతూ బీటీఏ సంఘం రాష్ట్రంలో బలమైన సంఘంగా, అంతేకాకుండా ఆంధ్రప్రదేశ్ లోనూ, తెలంగాణ లో కూడా బీటీఏ సంఘం ఒక మహాశక్తిగా ఎదుగుతుందని తెలిపారు. ఒక మహిళను రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించిన ఘనత ఒక బహుజన టీచర్ అసోసియేషన్ కు మాత్రమే దక్కుతుంది అని అన్నారు. రాష్ట్రంలో అనేక జిల్లాలలో సంఘం బలోపేతానికి రాష్ట్ర శక్తి వంచన లేకుండా కృషి చేస్తుందని అదేవిధంగా బి టి ఏ సంఘం ఆవిర్భవించిన నెల్లూరు జిల్లా



సంఘానికి తలమానికంగా పనిచేస్తుందని వారు కొనియాడారు. జిల్లా అధ్యక్షుడు మణి సుబ్బు మాట్లాడుతూ నేటికీ జిల్లాలోని 36 మండలాల్లో క్యాంపెయిన్ నిర్వహించి సభ్యత్వ నమోదు నిర్వహిస్తుందని తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ మాస ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో అభివృద్ధికి రాష్ట్ర శాఖ సహాయ సహకారాలు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు తెలిపారు. రాష్ట్ర నాయకులు విధిగా సంఘ సభ్యత్వ కార్యక్రమాల్లో, మండల కార్యాలయంలో విధిగా పాల్గొని జిల్లాని



ముందు వరుసగా ఉంచాలని, అన్ని మండలాల్లో కాంపెయిన్ నిర్వహించి సత్తా చాటే విధంగా రాష్ట్ర నాయకత్వం మార్గదర్శనం చేయాలని కోరుకోరారు. ఈ సందర్భంగా అనేకమంది రిటైర్డ్ అయిన ఉపాధ్యాయులను, రాష్ట్ర నాయకులను ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పల్లం వేణుగోపాల్, రాష్ట్ర కోశాధికారి పి ఆదినారాయణ, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ముసలయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు వరుసగా మనోజ్ కుమార్, పి లక్ష్మయ్య, కట్టా రమేష్, ఎం.భాస్కర్ , వెంకటేశ్వర్లు మరియు రాష్ట్ర కార్యదర్శులు జిల్లా నాయకులు, జిల్లాలోని అన్ని డివిజన్లోని మండలాల సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఈ రోడ్డును బాగు చేయండి సారు..



**శ్రీకాళహస్తి పెన్ పవర్ , ఆగస్టు 3 :**


శ్రీకాళహస్తి వయా ముచ్చువోలు వెంకటగిరి మార్గమధ్యం ఏం పుత్తూరు దొమ్మరపాలెం మధ్యలో అధ్వానంగా రోడ్డు భారీ గుంతలు తరచూ ప్రమాదాలు ఇటీవలే దొమ్మర పాలెం నుండి ముచ్చువోలు మీదగా పల్లంపేట వరకు రోడ్లు విస్తరించి తారు రోడ్డు ఏర్పాటు.. మార్గమధ్యాన్ని వదిలేసిన అధికారులు.

# శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం బోర్డు ఛైర్మన్ పదవి కోసం గట్టి ప్రయత్నాలు?




**శ్రీకాళహస్తి పెన్ పవర్ , ఆగస్టు 3 :**

శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ ఛైర్మన్ పదవి ఎవరికి దక్కుతుందా అని సర్వత్ర చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికే ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి చెంచయ్య నాయుడు పేరు గట్టిగా వినిపిస్తున్నారు. కానీలో కొంతమంది బీసీ నాయకులకు ఇవ్వాలని ప్రతిపాదిస్తున్నట్లు సమాచారం. ఇదిలా ఉంటే కూటమి ప్రభుత్వంలో భాగమైన ట్రస్ట్ బోర్డు పగ్గాలు చేపట్టాలని గట్టి ప్రయత్నాలు చేస్తున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి.



# ఆగస్టు 5 నుంచి 7వ తేదీ వరకు శ్రీవారి ఆలయంలో పవిత్రోత్సవాలు

**తిరుమల/పెన్ పవర్/ఆగస్టు 03:**

తిరుమల శ్రీవారి ఆలయంలో ఆగస్టు 5 నుంచి 7వ తేదీ వరకు పవిత్రోత్సవాలు వైభవంగా జరుగనున్నాయి. ఆగస్టు 4న అంకురార్పణతో ఈ ఉత్సవాలు ప్రారంభమవుతాయి. ఏడాది పొడవునా ఆలయంలో జరిగే అర్చనలు, ఉత్సవాల్లో యాత్రికుల వల్లగానీ, సిబ్బంది వల్లగానీ తెలియక కొన్ని దోషాలు జరుగుతుంటాయి. వీటివల్ల ఆలయ పవిత్రతకు ఎలాంటి లోపం రానీయకుండా ఆగమశాస్త్రం ప్రకారం పవిత్రోత్సవాలు నిర్వహిస్తారు. పవిత్రోత్సవాలు తిరుమలలో 15-16 శతాబ్దాల వరకు జరిగినట్టు ఆధారాలున్నాయి. 1962వ సంవత్సరం నుంచి దేవస్థానం ఈ ఉత్సవాలను పునరుద్ధరించింది. ఉత్సవాల్లో భాగంగా మూడు రోజుల పాటు ఆలయంలోని సంపంగి ప్రాకారంలో ఉదయం 9 నుంచి 11 గంటల వరకు స్నపనతిరుమంజనం నిర్వహిస్తారు. సాయంత్రం ప్రత్యేకంగా అలంకరించిన ఆభరణాలతో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీమలయప్పస్వామివారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిస్తారు. ఆగస్టు 5న పవిత్రాల ప్రతిష్ఠ, ఆగస్టు 6న పవిత్ర సమర్పణ, ఆగస్టు 7న పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**ఆర్జితసేవలు రద్దు...:** పవిత్రోత్సవాల్లో ఆగస్టు 4న అంకురార్పణ కారణంగా సహస్రదీపాలంకార సేవను టీటీడీ రద్దు చేసింది. అదేవిధంగా,



ఆగస్టు 5న అష్టదళ పాద పద్మారాధన సేవ, ఆగస్టు 7న తిరుప్పావడ సేవ పాటు పాటు ఆగస్టు 5 నుండి 7వ తేదీ వరకు కల్యాణోత్సవం, ఊంజల్సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలు రద్దయ్యాయి.

# గ్రామాభివృది కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం..

### ఎమ్మెల్యే డాక్టర్ పాశిం.సునీల్ కుమార్



**గూడూరు,పెన్ పవర్,జూలై 3**

వాకాడు మండలానికి చెందిన తీరప్రాంతాల గ్రామాలు పూడి, రాయి దొరువు, వైట్ కుప్పం ప్రజలు శాసన సభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ ను వారి నివాసంలో కలసి, తమ గ్రామాలకు సరైన రహదారి సౌకర్యం లేకపోవడం వల్ల ఎదుర్కొంటున్న ఇబ్బందులను విన్నవించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఎన్నికల ప్రచారం సమయంలో ఈ ప్రాంతాలను స్వయంగా సందర్శించానని, అక్కడి రోడ్ల దుస్థితిని తనకు తెలుసని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో దాదాపు రూ.1 కోటి విలువైన ప్రపోజల్స్ ఆధారంగా అవసరమైన ఎస్టిమేషన్లు సిద్ధం చేసి, సంబంధిత విభాగాలకు నిధుల మంజూరుకు ఇప్పటికే పంపినట్లు తెలిపారు. త్వరలోనే పూడి, రాయి దొరువు, వైట్ కుప్పం గ్రామాల్లో రోడ్డు పనులు ప్రారంభమవనున్నట్లు హామీ ఇచ్చారు. గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఏ ఆర్ డి సంస్థ చైర్మన్ బషీర్,,పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.

# రేపు కరెంటు ఆఫీసు వద్ద జరుగు ధర్నాను జయప్రదం చేయండి.



**కావలి: పెన్ పవర్-( ఆర్సీ ఇంచార్జ్) ఆగస్టు 3**

వామపక్ష పార్టీల పిలుపు మేరకు స్మార్ట్ మీటర్లను ఇళ్ళకి బిగించవద్దని కోరుతూ పుల్లారెడ్డి నగర్ లోని రెసిడెన్సిఎల్ శ్రీనిలయం, కే ఆర్ ఎస్ గోల్డ్ హోమ్స్ ఇంకా మరికొన్ని అపార్ట్మెంట్లలో వామపక్ష పార్టీల నాయకులు స్మార్ట్ మీటర్ల వలన వచ్చే ఇబ్బందులను వివరిస్తూ స్మార్ట్ మీటర్ల విధానాన్ని ప్రజలు వ్యతిరేకించాలని చెబుతూ స్మార్ట్ మీటర్ల పై ఈనెల 5వ తేదీన డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కార్యాలయం వద్ద వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో జరుగు ధర్నాలో ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని నాయకులు పులుపునిచ్చారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు పసుపులేటి పెంచలయ్య, సిపిఐ నాయకులు డి దర్గా బాబు, సిపిఐ ఎంఎల్ నాయకులు ఎల్ లక్ష్మారెడ్డి, మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ మీటర్ల విధానం తీసుకుని వచ్చి ఇళ్లకు, షాపులకు, అపార్ట్మెంట్లకు బిగించి ప్రజల వద్ద నుండి కరెంటు చార్జీల పేరుతో ఎక్కువ డబ్బులు గుంజి ఆదాని కి లాభాలు చేకూర్చే పనిలో ఉన్నారని ఈ స్మార్ట్ మీటర్ల వలన ప్రజల పై వేల రూపాయలు భారం పడుతుందని ఇప్పటికే కరెంటు చార్జీల భారం ప్రజలపై 16 వేల కోట్ల రూపాయలు పడిందని పెరిగిన కరెంటు బిల్లులు కట్టలేక ప్రజలు సతమతమవుతున్నారని ఇప్పుడు మరల స్మార్ట్ మీటర్ల విధానం తీసుకొచ్చి ప్రభుత్వం ప్రజలపై బారాలపై భారాలు మోపడం ఎంతవరకు న్యాయమని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు స్మార్ట్ మీటర్లను ట్రూఅప్ కరెంటు చార్జీలను వ్యతిరేకించిన ప్రస్తుత ప్రభుత్వం, నాయకులు ఇప్పుడు గత ప్రభుత్వ విధానాలను అమలు చేయడం ఏమిటని కరెంటు చార్జీలను పెంచబోమని గతంలో చెప్పిన ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానం అమలు చేయకుండా మంచి పరిపాలన అని చెబుతున్న రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్మార్ట్ మీటర్ల ను ఇళ్లకు బిగించే విధానాన్ని మానుకోవాలని ట్రూ ఆప్ సర్దుబాటు చార్జీల పేరుతో పెంచిన కరెంటు చార్జీలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలపై భారాలు మోపితే పోరాటాలు ఉంటాయని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు జి మధుసూదనరావు, సిపిఐ నాయకులు నరసింహం, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తిలో ఆగస్టు 11న ప్రజా పరిష్కార వేదిక



**శ్రీకాళహస్తి పెన్ పవర్, ఆగస్టు 3 :**

శ్రీకాళహస్తిలో ఆగస్టు 11వ తేదీన నియోజకవర్గ స్థాయిలో ప్రజా సమస్య పరిష్కార వేదికను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ తెలిపారు. శనివారం జరిగిన అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో రైతులు పలు సమస్యలపై ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, కలెక్టర్ వెంకటేశ్వర్ దృష్టికి తీసుకువచ్చారు. రైతులు రెవెన్యూ సమస్యలు తన దృష్టికి తీసుకువచ్చారని వాటిని పరిష్కార నిమిత్తం గ్రీవెన్స్ డే నిర్వహిస్తున్నామన్నారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ను సద్వినియోగం చేసుకోండి

**తిరుపతి/పెన్ పవర్/ఆగస్ట్ 03**

ప్రతి సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించే డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ఐఏఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో ఆగస్టు 4 వ తేది సోమవారం ఉదయం 10 గంటల నుండి 2 గంటల వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం, 10.30 నుండి 11.30 గంటల వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. పోన్ ద్వారా పిర్యాదులు చేసేవారు 0877-2227208 కి కాల్ చేసి మాట్లాడవచ్చుని, ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తిరుపతి ప్రజలకు కమిషనర్ శ్రీమతి ఎన్.మౌర్య ఐఏఎస్ గారు తెలియజేశారు.

గమనిక: అర్జీదారులు వినతిపత్రంతో పాటు ఆధార్ కార్డు జతపరిచి, పనిచేయు ఫోన్ నంబర్లను పొందుపరచాలని కమిషనర్ తెలిపారు.



## దుర్గి మండలం సోషల్ మీడియా సెక్రటరీగా షేక్ సైదా నియమికం

**పెన్ పవర్ కారంపూడి ఆగస్టు 3**

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ దుర్గి మండలం సెక్రటరీగా షేక్ సైదా ను నియమిస్తూ పార్టీ అధిష్టానం ఆదేశాలు జారీ చేసింది. షేక్. సైదా మొదటి నుంచి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో క్రియశిలక సభ్యునిగా పనిచేస్తూ మాచర్ల నియోజకవర్గంలో సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ మంచి పేరుని సంపాదించుకున్నారు. ఈ సందర్భంగా షేక్ సైదా మాట్లాడుతూ వైయస్ఆర్సీపీ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు మాచర్ల మాజీ ఎమ్మెల్యే పల్నాడు జిల్లా వైసీపీ అధ్యక్షులు పిన్నెల్లి. రామకృష్ణరెడ్డి గారి ఆధ్వర్యంలో మాచర్ల నియోజకవర్గం లోని దుర్గి మండలం సోషల్ మీడియా సెక్రటరీగా నియమించినందుకు వారికి ధన్యవాదాలు తెలిపారు. అలాగే రాబోయే రోజుల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి మరింత ఎక్కువగా పని చేస్తానని తెలియజేశారు.



పెన్ పవర్
గుంటూరు | బాపట్ల | పల్నాడు

# గ్రానైట్ బండల కింద నలిగిన వలస కార్మికుల బతుకులు



- బల్లికురవ సమీపంలోని సత్య కృష్ణ గ్రానైట్ లో ఘోర ప్రమాదం
- ఆరుగురు మృతి, 8 మంది క్షతగాత్రులు
- మృతుల సంఖ్య పెరిగే అవకాశం
- మృతిచెందిన వారు ఒడిశా వాసులుగా గుర్తింపు
- నిబంధనలు పాటించకనే ప్రమాదానికి కారణమా!
- సహాయక చర్యలు చేపట్టిన పోలీసు యంత్రాంగం
- దుర్ఘటన పై స్పందించిన సిఎం, మంత్రులు రవికుమార్, పార్థసారథి, రాం ప్రసాద్ రెడ్డి
- ప్రమాద ఘటన పై జిల్లా కలెక్టర్ తో మాట్లాడిన సిఎం
- ప్రమాద స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ తుషార్ డూడి











**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు/ రిపోర్టర్ బల్లికురవ పెన్ పవర్,ఆగష్టు 03**

పొట్ట చేత పట్టి వందల కిలోమీటర్ల దూరం నుండి కుటుంబ సభ్యులకు దూరంగా పరాయి రాష్ట్రం నుంచి వచ్చిన వారంతా ఒడిశా నుంచి వచ్చిన వలసజీవులు. ఓ గ్రానైట్ క్వారీలో పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఆదివారం అయిన కూడా విశ్రాంతి లేకుండా పనికోసం వచ్చారు. వారికి పనితోనే కాలక్షేపం ఏమో! పనికి వెళ్లిన కార్మికులకు అదే చివరి రోజు అవుతుందని కలలో కూడా ఊహించి ఉండరు. క్వారీలోని బండరాళ్ల రూపంలో వలసజీవుల బ్రతుకులను చిదిమేసింది. ఒకరు కాదు, ఇద్దరు కాదు. ఏకంగా ఆరుగురిని బలితీసుకుంది. ఈ సంఖ్య ఇంకా పెరగవచ్చు కూడా. ఇంతంటి పెను విషాదకరమైన,దురదృష్టకరమైన సంఘటన బాపట్ల జిల్లా బల్లికురవ మండలం పరిధిలోని ఓ క్వారీలో ఆదివారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. అందిన ప్రాథమిక సమాచారం మేరకు..

**బాపట్ల జిల్లా బల్లికురవ సమీపంలో సత్య కృష్ణ ...**

గ్రానైట్? క్వారీలో ఆదివారం మధ్యాహ్నం దుర్ఘటన జరిగింది. క్వారీ అంచు విరిగిపడి అందులో పనిచేస్తున్న ఒడిశాకు చెందిన కార్మికులు నలుగురు అక్కడికక్కడే మృతి చెందారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరో ఇద్దరు చనిపోయారు. ప్రమాద జరిగిన సమయంలో 16 మందికి గ్రానైట్ పరిశ్రమలో పనిచేస్తున్నట్లు సమాచారం. వీరంతా రోజూమాదిరి ఉదయం పనిలోకి వెళ్లినట్లు తెలుస్తోంది. బండరాళ్లను పగులగొట్టే పనిలో ఉన్నారు. ఇంతలో ఓ పెద్దరాయి ప్రమాదవశాత్తూ జారిపడినట్లు విశ్వసనీయ సమాచారం. ఈ ప్రమాదంలో ఆరుగురు మృత్యువాత పడ్డారు. మరికొందరు తీవ్రంగా గాయపడగా, వారిని ఒంగోలు, అద్దంకి ఆస్పత్రికి తరలించారు. ఇంకా రాళ్ల కింద పడిన వారిని వెలికి తీసే పనిలో పోలీసు యంత్రాంగం నిమగ్నమయ్యారు. మృతుల వివరాలతో పాటు ప్రమాదానికి గల కారణాలు పూర్తి స్థాయిలో తెలియాల్సి ఉంది.

**నిబంధనలకు తిలోదకాలు..**

గ్రానైట్ పరిశ్రమలలో నిబంధనలు పాటించకనే తరచూ ప్రమాదాలు సంభవిస్తున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి. అందులో పనిచేసే కార్మికులకు మౌలిక సదుపాయాలు కల్పించడంలోనూ యాజమాన్యాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రమాదం ఉందని తెలిసినా కూడా కార్మికులతో పని చేయించడం ఏమిటి అని సర్వత్రా ఆగ్రహ జ్వాలలు వ్యక్తమవుతున్నాయి. వలసజీవుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని ప్రజా సంఘాలు,కార్మిక సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి ఘోర ప్రమాదాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వాలు, పాలకులకు పట్టదా అని ప్రశ్నిస్తున్నారు. ప్రమాద బాధిత కుటుంబాలకు పరిహారం అందించి, వారిని ఆదుకోవాలని కార్మిక, ప్రజాసంఘాల నాయకులు కోరుతున్నారు.

**ప్రమాదంపై సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి...**

బాపట్ల జిల్లా బల్లికురవ సమీపంలో గ్రానైట్ క్వారీలో జరిగిన ప్రమాదంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ప్రమాద వివరాలను జిల్లా కలెక్టర్ ను అడిగి తెలుసుకున్నారు. ప్రమాద ఘటనపై పూర్తి విచారణ జరపాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని తెలిపారు. మృతుల కుటుంబాలను పరామర్శించి వారికి ప్రభుత్వం నుండి వచ్చే అన్ని సదుపాయాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

**ప్రమాదంపై స్పందించిన మంత్రులు...**

గ్రానైట్ క్వారీలో జరిగిన ప్రమాద ఘటనపై రాష్ట్ర మంత్రులు గొట్టిపాటి రవికుమార్, కొలుసు పార్థసారధి, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి లు దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మృతి చెందిన కుటుంబాలను ప్రభుత్వం తరపున ఆదుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించే విధంగా వెంటనే చర్యలు తీసుకోవాలని వైద్యులను సూచించారు. క్వారీలో జరిగిన ప్రమాద ఘటనపై సమగ్ర విచారణ చేసి ప్రమాద కారకుల పై చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ప్రమాద స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ గ్రానైట్ క్వారీలో జరిగిన ఘోర ప్రమాద ఘటనను తెలుసుకున్న బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఘటన స్థలాన్ని పరిశీలించారు. కూలీలపై బండ రాయి పడి నలుగురు కూలీలు ప్రమాద స్థలంలోనే మృతి చెందినట్లు, ఇరువురు కూలీలు ఆసుపత్రి లో వైద్యం పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. ప్రమాదం జరిగిన సమయంలో 9 మంది కూలీలు ఉన్నారని ప్రాథమిక సమాచారంగా ఆయన చెప్పారు. మృతులు దండ బడత్య, దలాయ్, బనకుల చెహ్రూ, భాస్కర్, సంతోష్ గౌడ్, ముస్సాజనగా లుగా గుర్తించినట్లు ఎస్పీ తెలిపారు.

# వేటపాలెంలో విచ్చలవిడిగా కొనసాగుతున్న గాడిదల సంహారం



**వేటపాలెం,పెన్ పవర్,ఆగష్టు 03**

బహిరంగంగా గాడిద మాంసం అమ్మకాలు పట్టించుకోని అధికార యంత్రాంగం మండల పరిధిలోని పలు గ్రామాల్లో గుట్టు చప్పుడు కాకుండా గాడిద మాంసం అమ్మకాలు గతంలో జరుగుతూ ఉండేవి. ప్రస్తుతం మాత్రం విచ్చలవిడిగా బహిరంగంగానే ఈ ప్రక్రియ కొనసాగుతుంది ఇందుకు ఉదాహరణ చిత్రాల్లో మీరు చూస్తున్న దృశ్యాలు 216 జాతీయ రహదారికి ఆనుకొని పొట్టి సుబ్బయ్య పాలెం వెళ్లారు గాడిద మాంసం బహిరంగంగానే విక్రయిస్తున్నారు కట్టడి చేయాల్సిన ఉన్నతాధికారులు మాత్రం పట్టించుకోకపోవడం కడు శోచనీయం అపోహలు: గాడిద మాంసం తింటే లైంగిక శక్తి పెరుగుతుందని, శారీరక బలం వస్తుందని, వెన్నునొప్పి, ఆస్తమా వంటివి నయమవుతాయని కొంతమంది నమ్ముతున్నారు. అయితే, ఈ వాదనలకు ఎలాంటి శాస్త్రీయ ఆధారాలు లేవు. వైద్య నిపుణులు ఈ అపోహలను తోసిపుచ్చారు. చట్టవిరుద్ధం: భారతదేశంలో గాడిద మాంసం అమ్మడం, తినడం చట్టవిరుద్ధం. గాడిదలను వధించడం, వాటి మాంసాన్ని అమ్మడం ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ యాక్ట్-2006, ఐపీసీ సెక్షన్ 429 ప్రకారం నేరం. దీనికి ఐదేళ్ల వరకు జైలు శిక్ష జరిమానా విధించవచ్చు. నిఘా దాడులు శూన్యం జంతు సంరక్షణ కార్యకర్తల ఫిర్యాదుల ఆధారంగా పోలీసులు తరచుగా గాడిద మాంసం విక్రయాలపై దాడులు చేస్తున్నారు. ఈ దాడుల్లో మాంసాన్ని స్వాధీనం చేసుకోవడం, నిందితులను అరెస్టు చేయడం వంటివి నామమాత్రం గానే జరుగుతున్నాయి. గాడిదల సంఖ్య తగ్గుదల: గాడిద మాంసం కోసం వాటిని విపరీతంగా చంపడం వల్ల దేశంలో గాడిదల సంఖ్య గణనీయంగా తగ్గుతోంది. 2012లో దేశంలో 0.32 మిలియన్లు ఉన్న గాడిదల సంఖ్య 2025 నాటికి 0.12 మిలియన్లకు పడిపోయిందని లైవ్ స్టాక్ సెన్సస్ నివేదికలు చెబుతున్నాయి ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు కలుగజేసుకొని నియంత్రించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు కోరుతున్నారు.



## వైద్యం ఇప్పుడు వ్యాపారమా

# ప్రజల ఆవేదన

**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి ఆగస్టు 3**

పల్నాడు జిల్లా కేంద్రం అయినా నరసరావుపేట లో వైద్యం ఇపుడు వ్యాపారంగా మారిపోయింది. ఒక్కరోజు సాధారణ జలుబు లేదా జ్వరం వచ్చినా, ప్రజలు హాస్పిటల్ బాట పడటమే భయంగా మారింది. వైద్యం - ఇది ఒక సేవగా కాకుండా వ్యాపారంగా మారిపోయింది అనే వాస్తవాన్ని నరసరావుపేట ప్రజలు బాధతో అంటున్నారు. వైద్య విద్యకు లక్షలు ఖర్చు పెట్టి చదివిన కొంతమంది డాక్టర్లు, ఇప్పుడు ప్రజల ప్రాణాలను రక్కసిగా చూస్తూ, కోట్ల రూపాయల సంపాదన దిశగా పరితపిస్తున్నారు. సూపర్ స్పెషాలిటీ పేరుతో ఓ చిన్న రోగాన్ని కూడా పెద్ద సమస్యగా చెప్పి, ఇన్సూరెన్స్ ఉందా? ఆరోగ్యశ్రీ ఉందా? అనే ప్రశ్నలతో మొదలు పెడుతున్నారు. జనానికి ఏం జబ్బు వచ్చిందో కంటే ముందు, వాళ్ల వద్ద డబ్బు ఉందా లేదా అనే విషయంలో ఆసక్తి చూపుతున్నారు. ప్రభుత్వం పేదల కోసం ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ పథకం ప్రయోజనాలు ప్రజలకు చేరకముందే, ప్రైవేటు హాస్పిటళ్లు అది సరిపోదని, ఆరోగ్యశ్రీ డబ్బులు ఆలస్యం అవుతాయని అదనంగా వేల రూపాయల వసూలు చేస్తుండటం శోచనీయం. ఒకప్పుడు వందలతో జరిగే చికిత్సలు ఇప్పుడు లక్షలు ఖర్చు పెట్టినా పూర్తిగా వైద్యం జరగదు అన్నది దారుణ వాస్తవం. ప్రస్తుతం సాధారణ ప్రసవం (నార్మల్ డెలివరీ) కూడా అరుదైపోయింది. చిన్న చిన్న వైద్య అవసరాలకు పెద్ద పరీక్షలు, స్కాన్లు, అడ్మిషన్లు -




ఇవన్నీ సామాన్యుడి పై భారంగా మారాయి. నెలకు ఐదు వేలు పది వేలు సంపాదించే వ్యక్తి కుటుంబానికి వైద్య ఖర్చులు భరించలేని స్థాయికి చేరాయి. ఇది వైద్యం కాదు - వ్యాపారం. అని స్థానికులు వాపోతున్నారు. ప్రభుత్వ అధికారులు ఇదేం జరుగుతుందో తెలుసుకునే సమయం వచ్చిందీ అని నిపుణులు హెచ్చరిస్తున్నారు. వైద్యం ఒక్కొక్కరికి అందుబాటులో ఉండాలి, అందరి హక్కుగా ఉండాలి. ప్రస్తుత పరిస్థితిని మానవతా దృష్టితో పరిగణించి ప్రభుత్వాలు, వైద్య సంస్థలు స్పందించాలని నరసరావుపేట ప్రజలు గళమెత్తుతున్నారు. ఎప్పటికయినా అధికారులు స్పందించి హాస్పిటల్ పై నిగా ఉంచి తగిన చర్యలు తుసుకోవలసినదిగా సామాన్య ప్రజలు ప్రజా ప్రతినిధిలను, అధికారులను కోరుతున్నారు.

Generated by Foxit PDF Creator © Foxit Software
http://www.foxitsoftware.com For evaluation only.

## ఆదివాసి జెండాను ఆవిష్కరించిన పద్దం వెంకటకృష్ణ



**జీలుగుమిల్లి, పెన్ పవర్, ఆగస్టు 2:**
గిరిజనుల హక్కుల కోసం గిరిజనులు అంతా ఐక్యంగా ఉండి కాపాడుకోవాలని కొమురం భీం యూత్ అధ్యక్షులు పద్దం వెంకటకృష్ణ సూచించారు. శనివారం జీలుగుమిల్లిలో తహసిల్దారు కార్యాలయం ఎదురుగా పివికే గ్రౌండ్ నందు ఆదివాసి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ ఆదివాసి దినోత్సవం ఆగస్టు 9వ తేదీన కె ఆర్ పురం ఐటీడీఏ కార్యాలయం నందు నిర్వహించబడనని తెలిపారు. నియోజకవర్గంలోని గిరిజనులు అంతా పాల్గొని ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవాలని తెలిపారు. గిరిజనుల ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేపట్టారు. కొమురం భీం యూత్, ఆదివాసి సంక్షేమ పరిషత్ సభ్యులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షులు పూనం వెంకటేశ్వరరావు, కార్యదర్శి పందు జగదీష్, కొమరం భీమ్ యూత్ సభ్యులు తామ సింగన్న దొర, మొడియం సాయి, బొగ్గం రాంబాబు, పరిషిక రమేష్, చిర్రి పవన్, మడకం తమన్న దొర, మడకం బాలకృష్ణ, కొలుము రాజకుమార్, కోరం రవికుమార్, ఎం అంజి ,చింతం పుల్లారావు, పందు సాయి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## యువత పారిశ్రామికాభివృద్ధి సాధించాలి : ఎమ్మెల్యే శ్రీనివాస్



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, ఆగస్టు 3:**
యువత పారిశ్రామికాభివృద్ధి సాధిస్తూ స్వయం సమృద్ధితో మరికొందరికి జీవనోపాధి కల్పించే దిశగా ముందుకు అడుగులు వేయాలని ఎమ్మెల్యే శ్రీనివాస్, భవన నిర్మాణ కార్మిక సంఘ చైర్మన్ వలవల బాబ్జి పిలుపుని చ్చారు. తాడేపల్లిగూడెం మండలం జగన్నాధపురం లో నూతనంగా నిర్మించిన అపర్ణ ఎంటర్ప్రైజెస్ వాటర్ ప్లాంట్ ను ఆదివారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా యువత ఈ దిశగా ముందుకు అడుగులు వేయాలని సూచించారు. నాణ్యమైన మంచినీరు అందరికీ అందించే దిశగా ఈ ప్లాంట్ నిర్వహణ సాగాలని తెలిపారు. ప్లాంట్ నిర్వాహకుడు కాకర్ల కిట్టును అభినందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు పరిమి రవికుమార్, ఏఎంసీ వైస్ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, జనసేన నాయకులు పాలూరి వెంకటేశ్వరరావు, ఆరుగొలను సొసైటీ మాజీ చైర్మన్ రెడ్డి రాము, మాజీ ఎంపీపీ కాకర్ల రమాదేవి ప్రభాకర్, మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు కూటమి నాయకులు పాల్గొన్నారు.

::::::::::::::::::::::::–

31

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే మద్దిపాటి

**గోపాలపురం, పెన్ పవర్, ఆగస్టు 3:**



గోపాలపురం శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు ఆదివారం పలు గ్రామాల్లో పర్యటించారు. మండల బిజెపి నాయకులు వెదుళ్ళ కుంట గ్రామానికి చెందిన బొడ్డు వీరరాఘవులు తండ్రి కృష్ణారావు ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే టిడిపి నాయకులతో కలిసి వీర రాఘవులు ఇంటికి వెళ్లి కుటుంబీకులను పరామర్శించి ఓదార్చారు. మృతుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొర్లపాటి రాము, స్థానిక టిడిపి నాయకులు జేష్ట శ్రీనివాసరావు, యం ట్ర ప్రగడ మంగారావు, జొన్నలగడ్డ ప్రసాద్, జేష్ట శ్రీధర్, భూ రెడ్డి వాసు, మద్దిపాటి రమేష్, తదితరులు ఉన్నారు. అనంతరం గోపాలపురంలో మృతి చెందిన ఎం గంగరాజు ఇంటికి వెళ్లి కుటీంబీకులను పరామర్శించి మృతిని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## కొంకాపల్లి లో మెగా మెడికల్ క్యాంప్

**అమలాపురం పెన్ పవర్ ఆగష్టు 03:**




కొంకాపల్లిలో జనసేన నాయకులు గుండుమోగుల బాలు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెగా మెడికల్ క్యాంప్, రక్తదాన శిబిరం, కంటి పరీక్ష కేంద్రాలను ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దంతులూరి వాసురాజు, ఎంపిటిసి పనస బుజ్జి, దూలం బుజ్జి, తిక్క సరస్వతి, కొరసాల వీరబాబు, బుర్ర సుబ్రహ్మణ్యం, కానీపూడి రమేష్, రొక్కాల నాగేశ్వరరావు మరియు తదితరులు పాల్గొన్నారు.

## మోటార్ సైకిల్ 'ఢీ' మహిళ మృతి

**అడ్డతీగల, పెన్ పవర్ ,ఆగస్టు03:**
అడ్డతీగల మండలం గొండోలు గ్రామపంచాయతీ గొండోలు గ్రామ సమీపంలో ఎన్ హెచ్ 516 హైవేపై గేదెల మంద ఒక్కసారిగా రోడ్డుపైకి రావడంతో కోన లోవ వైపు నుండి అడ్డతీగల వైపు వస్తున్న మిరియాల.సత్తి బాబుకు చెందిన మోటార్ సైకిల్ అదుపుతప్పి గొండోలు గ్రామానికి చెందిన పశువుల కాపరి బేలం. రామయ్యమ్మ 53అనే మహిళను



మోటార్ సైకిల్ ఢీకొట్టగా, రామయ్యమ్మ అక్కడికక్కడే మరణించినట్లు గ్రామస్తులు తెలిపారు. విషయం తెలిసిన వెంటనే అడ్డతీగల పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు, అనంతరం మృతదేహాన్ని అడ్డతీగల ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు అడ్డతీగల ఎస్సై బి.వినోద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## రిపోర్టర్ ను పరామర్శించిన పెన్ పవర్ దినపత్రిక ఎడిటర్ ఆనంద్

**అమలాపురం పెన్ పవర్ ఆగస్టు 3:**
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పెన్ పవర్ దినపత్రిక బ్యూరో ఇంచార్జ్ పెంట నాగ శ్రీనివాస్ ను పెన్ పవర్ దినపత్రిక ఎడిటర్ గట్యాడ ఆనంద్ ఆదివారం పరామర్శించారు. 12 రోజుల క్రితం రిపోర్టర్ నాగ శ్రీనివాస్ తండ్రి పెంట నారాయణస్వామి,అనారోగ్యం కారణంగా మృతి చెందడంతో, పితృవియోగం తో బాధపడుతున్న రిపోర్టర్ నాగ శ్రీనివాస్ కుటుంబ సభ్యులను పెన్ పవర్ ఎడిటర్ ఆనంద్ తో పాటు, కాకినాడ జిల్లా ఇంచార్జ్ దడాల ఏడుకొండలు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. పి గన్నవరం మాజీ ఎమ్మెల్యే





పాముల రాజేశ్వరి దేవి, తనయుడు ప్రకాష్ పరామర్శించారు. అదేవిధంగా అయినవిల్లి మండలం కే .జగన్నాధపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి గంగుమళ్ళ కాశి అన్నపూర్ణ శ్రీనివాస్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన జనసేన నాయకులు త్సవటపల్లి వెంకటేశ్వరరావు, అయినవిల్లి మండలం కొండుకుదురు గ్రామానికి చెందిన జనసేన స్టేట్ ప్రోగ్రాం సభ్యులు సుందరనేడి నాని కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థులు అబ్దుల్ కలాంను ఆదర్శంగా తీసుకోవాలి

**జగ్గంపేట జనసేన పార్టీ ఇన్చార్జ్ తుమ్మలపల్లి రమేష్**



కిర్లంపూడి, పెన్ పవర్,ఆగస్టు 03:
నేటి విద్యార్థులు దివంగత భారత రాష్ట్రపతి అబ్దుల్ కలాం ఆదర్శంగా తీసుకోవాలని జగ్గంపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జి తుమ్మలపల్లి రమేష్ అన్నారు. మండల కేంద్రమైన కిర్లంపూడి విజ్ఞాన భారతీ హై స్కూల్లో ఆదివారం జరిగిన సైన్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు వివిధ రంగాల్లో రాణించేందుకు దీక్ష బూనాలన్నారు.ఈ సైన్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమంలో భాగంగా సైన్స్, గణితం సబ్జెక్టులో విద్యార్థులు 350 మందికి ఆయా సబ్జెక్ట్స్ లో పోటీలు నిర్వహించారు.




ఆయా పోటీలలో విజేతలకు తుమ్మలపల్లి రమేష్ చేతుల మీదగా బహుమతులు అందించారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులకు విశ్వహిందూ పరిషత్ జగ్గంపేట అఖండ అధ్యక్షులు పాబోలు స్వామి భోజనాలు ఏర్పాట్లు చేసారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు అందరికీ తుమ్మలపల్లి రమేష్ గారి చేతుల మీదగా భోజనం వడ్డించారు ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జగ్గంపేట అఖండ అధ్యక్షుడు పాబోలు సీతారామస్వామి,మాజీ సొసైటీ అధ్యక్షుడు చదలవాడ బాబి, బి వి కె ప్రతినిధులు నారాయణరావు, సమితి సైనికులు,పాఠశాల కరస్పాండెంట్ , బాదంపూడి సూర్యనారాయణమూర్తి, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు గాడి శ్రీనివాసరావు,తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా స్నేహితుల దినోత్సవం
## ముఖ్య అతిధి గా ఎమ్మెల్సీ ఇశ్రాయిల్



**అల్లవరం, పెన్ పవర్, ఆగష్టు 03:**
స్నేహితుల దినోత్సవ సందర్భంగా అల్లవరం లో గణపతి పబ్లిక్ స్కూల్లో స్నేహితుల దినోత్సవం ఘనంగా జరిగింది ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులందరూ హాజరయ్యి స్నేహం యొక్క విలువను వివరించకుని తమ పాత రోజులు నెమర వేసుకున్నారు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ ఇశ్రాయిల్ హాజరయ్యారు ఈ సందర్భంగా స్వీట్లు పంచుకుని ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుతున్నారు.ఈ కార్యక్రమం లో ఎమ్మెల్సీ బొమ్మి ఇశ్రాయిల్,కంకిపాటి గణపతి,మంగళంపల్లి సుబ్రహ్మణ్యం,కాంద్రేగుల తిలక్, కంచర్ల శ్రీనివాసరావు, కొల్లు వెంకటరమణ రాజాజీ, బండి గుత్తాపు శ్రీను,జంగా నాగేశ్వరరావు, కలకత్తా రామకృష్ణ, కడలి శ్రీనివాసరావు, ఏడుకొండలు అల్లూరి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మురళికృష్ణంరాజు జన్మదిన వేడుకలు

**అధిక సంఖ్యలో శుభాకాంక్షలు తెలిపిన అభిమానులు**
**ముదునూరి సేవలను కొనియాడిన నాయకులు**

**ప్రత్తిపాడు, పెన్ పవర్, ఆగస్టు 3:**
ప్రత్తిపాడు నియోజక వర్గ వైఎస్ఆర్సిపి నేత, నరసాపురం పార్లమెంటరీ పరిశీలకుడు మరియు ఎం.ఎం.ఆర్. చారిటబుల్ ట్రస్ట్ అధినేత ముదునూరి మురళికృష్ణం రాజు పుట్టినరోజు వేడుకలు శనివారం ప్రత్తిపాడు నియోజక వర్గంలో ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన నివాసం వద్ద వైఎస్ఆర్సిపి నాయకులు,



ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. స్థానిక యువకులు, నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. కేక్ కట్ చేసి, పూలమాలలతో మురళికృష్ణంరాజును సన్మానించారు. జన్మదిన శుభాకాంక్షలతో ఆయన చుట్టూ సందడి వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా ప్రసంగించిన పలువురు నాయకులు, "ముదునూరి మురళికృష్ణంరాజు రాజకీయంగా నిరంతరంగా ప్రజల మధ్య ఉండే నేత. సేవా కార్యక్రమాల్లో ఆయన చూపిస్తున్న నిబద్ధత, అభివృద్ధి పట్ల ఉన్న ఆకాంక్ష, యువతకు ప్రోత్సాహం ఆయన నాయకత్వాన్ని ప్రత్యేకంగా నిలిపాయని కొనియాడారు.ఎం.ఎం.ఆర్. చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆయన చేస్తున్న సేవలను సైతం వక్తలు ప్రశంసించారు. విద్య, వైద్యం, గ్రామీణ అభివృద్ధి రంగాల్లో మురళికృష్ణంరాజు చేపట్టిన కార్యక్రమాలు అనేకమందికి లాభం చేకూర్చాయని తెలిపారు. నాయకత్వానికి అవసరమైన విలువలు ఆయనలో ఉన్నాయని అభిప్రాయపడ్డారు.

### కంచుమర్తి రాఘవని ఘనంగా సన్మానించిన
## మండల టిడిపి నాయకులు



**కిర్లంపూడి,పెన్ పవర్, ఆగస్టు 3:**
జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆదేశాలతో జగ్గంపేట నియోజకవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్ గా నియమితులైన జ్యోతుల నవీన్ కుమార్ నేతృత్వంలో జగ్గంపేట నియోజకవర్గ అభివృద్ధి కమిటీలో కిర్లంపూడి మండలం రామచంద్రపురం గ్రామానికి చెందిన సీనియర్ టిడిపి నాయకులు కంచుమర్తి రాఘవకి స్థానం కల్పించారు. దీంతో కిర్లంపూడి మండల టిడిపి నాయకులు ఎంపిపి తోట రవి ఆధ్వర్యంలో రామచంద్రపురం లోని కంచుమర్తి రాఘవ నివాసానికి చేరుకుని పూల మాలలతో, శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తోట రవి మాట్లాడుతూ కిర్లంపూడి మండల అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలన్నారు. సీనియర్ నాయకులైన కంచుమర్తి రాఘవకి నియోజవర్గ అభివృద్ధి కమిటీలో స్థానం కల్పించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అభివృద్ధి కమిటీ సభ్యులు కంచుమర్తి రాఘవ మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి కమిటీలో స్థానం కల్పించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకు, చైర్మన్ జ్యోతుల నవీన్ కుమార్ లకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏలేరు ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బస్వా వీరబాబు,వీరవరం సొసైటీ చైర్మన్,తోట గాంధీ,తామరాడ మాజీ సర్పంచ్ అనుకుల శ్రీకాంత్,క్లస్టర్ ఇంచార్జ్ పాఠంశెట్టి మురళీకృష్ణ, శృంగరాయునిపాలెం సర్పంచ్ పట్టు చంటిబాబు,ఉప సర్పంచ్ బొజ్జపు శ్రీనివాస్,మండల తెలుగు యువత అధ్యక్షుడు గండే కాశీ విశ్వనాథ్, టిడిపి నాయకులు పెనగంటి బాబ్జి,బొజ్జపునాగేశ్వరరావు, గొల్లపల్లి సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## రామచంద్ర రెడ్డి ని సన్మానించిన సభ్యులు



**గోపాలపురం,పెన్ పవర్ ఆగస్టు 3:**
మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు రామచంద్ర రెడ్డిని గోపాలపురం సభ్యులు ఆదివారం ఘనంగా సన్మానించారు. జిల్లా కమిటీ ప్రమాణ స్వీకారం మహోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన రామచంద్ర రెడ్డిని మండల సంస్థ చైర్మన్ జొన్నలగడ్డ రాంబాబు జొన్నలగడ్డ రాంబాబు,అధ్యక్షులు రాపాక ఫణి కిషోర్ తదితరులు పుష్పగుచ్ఛమంద చేసి ఘనంగా సన్మానించారు.అలాగే సంస్థ జిల్లా ఉపాధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేసిన వాశిబోయిన చంద్రయ్యను సైతం సభ్యులు సన్మానించి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి జుత్తుగ సూర్యచంద్రం, జిల్లా రక్త నిధి డైరెక్టర్ జోడాల వెంకటేశ్వరరావు,మాజీ అధ్యక్షులు ముప్పన కృప వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

Generated by Foxit PDF Creator © Foxit Software
http://www.foxitsoftware.com For evaluation only.



# మరిడమ్మ దేవస్థానం వద్ద అన్నదానం



**పెద్దాపురం, పెన్ పవర్, ఆగస్టు 3 :**
పెద్దాపురం పట్టణంలో కొలువై ఉన్న మరిడమ్మ అమ్మవారి దేవస్థానం వద్ద ఆదివారం భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అమ్మవారి ఆషాడ మాస జాతర మహోత్సవాలు ముగింపు సందర్భంగా ఏర్పాటుచేసిన ఈ అన్నదాన కార్యక్రమాన్ని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు) ప్రారంభించారు. అధిక సంఖ్యలో భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. అలాగే జాతర విజయవంతం కావడం పట్ల ఆలయ అధికారులు, సిబ్బంది భక్తులకు కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఫౌండర్ ట్రస్టీ డాక్టర్ చింతపల్లి శ్రీహర్ష, అసిస్టెంట్ కమీషనర్ కె. విజయలక్ష్మి, మున్సిపల్ మాజీ చైర్మన్ రాజా సూరిబాబురాజు, తదితరులు పాల్గొన్నారు.

### అగ్ని ప్రమాద బాధితులకు

# మంత్రి సుభాష్ ఆర్థిక సహాయం



**అమలాపురం పెన్ పవర్ ఆగస్టు 3 :**
ఇటీవల అగ్నిప్రమాదంలో ఇల్లు కోల్పోయి ,నిలువ నీడలేక ఇబ్బంది పడుతున్న రెండు కుటుంబాలకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అండగా ఉండి ఆపన్నహస్తం అందించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం అబ్బిరెడ్డి వారి వీధి శివారులో ఇటీవల జరిగిన అగ్రి ప్రమాదంలో రెండు ఇల్లు పూర్తిగా కాలిపోయి రెండు కుటుంబాలు గూడు లేక ఇబ్బంది పడుతున్నారు. ఆదివారం అమలాపురంలో పర్యటించిన మంత్రి సుభాష్ కు స్థానిక నాయకులు ఇరు కుటుంబాలు ఎదుర్కొంటున్న దయనీయస్థితిని వివరించారు. వెంటనే స్పందించిన మంత్రి సుభాష్ తక్షణసాయంగా ఒక్కో కుటుంబానికి రూ.15 వేలు చొప్పున మొత్తం రూ. 30 వేలు చెక్కు రూపంలో ఆర్థిక సహాయం చేశారు.దీంతో బాధితులు కుంచే శాంతమ్మ, వాసంశెట్టి పెద్దిరాజులు మంత్రి సుభాష్ చేసిన సహాయం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ పరంగా కూడా ఇరు కుటుంబాలను ఆదుకుంటామని,ఈ సందర్భంగా మంత్రి సుభాష్ హామీ ఇచ్చారు. మంత్రి వెంట పలువురు కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని మంత్రి సామాజిక సేవా గుణానికి ధన్యవాదాలు తెలిపారు.

### మెగా స్టార్ చిరంజీవి పాటలకు

# చిన్నారులు నృత్య ప్రదర్శన

**అంబాజీపేట, పెన్ పవర్, ఆగస్టు 3:**
సినీరంగంలో తనకంటు ప్రత్యేక స్థానం సాధించి ఎన్నో మంచి సినిమాలలో తన నటనను ప్రదర్శించి ఎంతోమంది అభిమానులను దక్కించుకున్న మహా నటుడు, సామాజిక సేవా నాయకుడు మెగా స్టార్ చిరంజీవి అని పి. గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అన్నారు. పద్మవిభూషణ్ మెగాస్టార్ చిరంజీవి జన్మదినాన్ని పురస్కరించుకుని, అఖిలభారత చిరంజీవి యువత వ్యవస్థాపకులు రవణం స్వామినాయుడు సూచనలతో మెగా డ్యాన్స్ కాంపిటీషన్స్ ఆదివారం ఘనంగా నిర్వహించారు. మాచవరం కోనసీమ శాలివాహన సంఘ భవనంలో కోనసీమ మెగా ఫ్యాన్స్ ఆధ్వర్యంలో ఈ మెగా డ్యాన్స్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం, నేత్రదానం వంటి సామాజిక సేవా కార్యక్రమాలను అభిమానులలోనూ, ప్రజల లోనూ అవగాహన కల్పించిన మహోన్నత వ్యక్తి మెగాస్టార్ చిరంజీవి అని కొనియాడారు. రక్తదాన కేంద్రం, నేత్రదాన కేంద్రాలను నేటి నిర్విరామంగా కొనసాగుతున్నాయని అన్నారు. మెగా డ్యాన్స్ పోటీలలో ఉత్సాహం గా చిన్నారులు పాల్గొని చిరంజీవి పాటలకు డ్యాన్స్ లతో తమ ప్రతిభను ప్రదర్శించారు. పోటీలలో విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. అనంతరం వేదికపై కేక్ కట్ చేసి మెగా స్టార్ చిరంజీవికి ముందస్తుగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెనమరెడ్డి నాగబాబు, శిరిగినీడి వెంకటేశ్వరరావు, నల్లా పవన్, మైపాల తాతాజీ, అరిగెల సూరిబాబు, వాకపల్లి దొరబాబు,



దొమ్మేటి సాయికృష్ణ, నల్లా చిట్టిబాబు, కొర్లపాటి వెంకటేశ్వరరావు, పత్తి దత్తుడు, మంచాల లోకేష్, బోనగిరి భూషణ్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

### ఏ ఒ, జోకా అమృతతోపాటు

## గ్రామ సచివాలయ సిబ్బందికి ఘనంగా సన్మానం

**కిర్లంపూడి, పెన్ పవర్ ఆగస్టు 3:**
కిర్లంపూడి మండలం ముక్కోలు గ్రామంలో గత ఐదు సంవత్సరాలు పనిచేసి ఇతర మండలాలకు బదిలీపైవెళ్లిన ఉద్యోగులను ఆదివారం ఘనంగా సన్మానించారు. ముక్కోలు గ్రామ సర్పంచ్ జ్యోతుల రాంబాబు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏలేరు ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బస్వా వీరబాబు విచ్చేశారు.ఈ సందర్భంగా వీరబాబు మాట్లాడుతూ ప్రజలకు రైతులకు ఉద్యోగులు అందించిన సేవలు మరువలేనివి అన్నారు. ఇతర మండలాల్లో కూడా ఇదే విధంగా ప్రజలకు సేవలు అందించి ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం మాజీ ఎమ్ పి పి గోపు అచ్యుత రామయ్య,గోపు నారాయణమూర్తి, దొడ్డా అప్పారావు, పంచాయతీ కార్యదర్శి కృష్ణ,గ్రామ రివెన్యూ అధికారి మందేటి గురయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ సూరిబాబు పలువురు రైతులు కలిసి శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సత్కరించారు.



## నిత్యయాత్రికుడు చౌక డేకు సత్కారం



**ఆలమూరు,పెన్ పవర్,ఆగస్టు 03:**
ఆలమూరు నుంచి సరస్వతీ పుష్కరాలకు మోటారు సైకిల్ పై యాత్ర చేసి మండలానికి విచ్చేసిన నిత్య యాత్రికుడు తలశిల సాయి నరేంద్ర (చౌకడే) కు చొప్పెల్ల కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఘన సత్కారం నిర్వహించారు. ఇప్పటివరకు 11 పుష్కరాలకు మోటార్ వెహికల్ పై యాత్ర చేసి రావడం అభినందనీయమని కమిటీ సభ్యులు అన్నారు. భారతీయ సంస్కృతీ, సాంప్రదాయాల ప్రత్యేకతను ఇటువంటి యాత్రలు చాటుతాయని వారు వ్యాఖ్యానించారు.కార్యక్రమంలో యలమంచిలి బుచ్చిరాజు,పిల్లా నారాయణమూర్తి, సుంకర మురళి, కొత్తూరు పెదకాపు, బళ్ల బాబి, మురకొండ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మణికంఠను అభినందించిన సిఐ, ఎస్ఐలు

**ఆలమూరు, పెన్ పవర్,ఆగస్టు 03:**
కొత్తపేట నియోజక వర్గం ఆలమూరు మండలం బడుగువానలంక గ్రామానికి చెందిన పాలూరి విజయ మణికంఠ ను రావులపాలెం రూరల్ సిఐ సిహెచ్ విద్యాసాగర్,ఆలమూరు ఎస్సై బి.నరేష్ లు అభినందించారు. ఇటీవల విడుదలైన కానిస్టేబుల్ పరీక్ష ఫలితాల్లో మణికంఠ ఎంపికైన సంగతి తెలిసిందే. పోలీసు శాఖలో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని వారు సూచించారు.మణికంఠ ను పూలమాలలు,శాలువాలతో వారు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ టిడిపి నాయకులు పాలూరు గోవిందరాజు, దూలం రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## బీసీలు కలిసికట్టుగా ఉండాలి : ఒమ్మి గంగరాజు



**ప్రత్తిపాడు, పెన్ పవర్, ఆగస్టు 3 :**
బీసీ వర్గం రాజ్యాధికారానికి చేరుకోవాలంటే ఐక్యతే మార్గమని సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఒమ్మి గంగరాజు పేర్కొన్నారు. ప్రత్తిపాడు మండలంలోని బవురువాక గ్రామంలో లీగల్ సెల్ నియోజకవర్గ కన్వీనర్ కిలపర్తి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు.%లీ%ఈ సందర్భంగా ఒమ్మి గంగరాజు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా, బర్ల వెంకటరమణను జిల్లా వైస్ ప్రెసిడెంట్‌గా నియమించి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం జరిగిన సమావేశంలో బీసీ సామాజిక, ఆర్థిక, రాజకీయ స్థితిగతులపై చర్చ జరిగింది. జిల్లా అధ్యక్షుడు బొడ్డు శ్రీనివాస్ మాట్లాడుతూ, "బీసీలు గళం వినిపించాలంటే రాజకీయ ప్రాతినిధ్యం అవసరం. అన్ని వర్గాల బీసీలు కలసి సంఘటితంగా ముందుకు సాగాలి. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు ప్రాధాన్యత కల్పించాల్సిందే" అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ముచ్చి అప్పలరాజు, యడ్ల వీరాస్వామి, కట్టమూరి కొండబాబు, ధర్నాలకోట తాతబ్బాయి, గొనగాల వెంకటరమణ, పెండ్యాల శివశంకర్, శెట్టి వెంకన్నబాబు, బర్ల గోవింద్, అవ్వ ఆదినారాయణ, కే లక్ష్మీనారాయణ, రాజబాబు, కోటేశ్వరరావు, మందపాటి లోవరాజు తదితరులు పాల్గొన్నారు.

# జగ్గంపేటలో ఘనంగా కాశీ కావిడ యాత్ర



**జగ్గంపేట, పెన్ పవర్, ఆగస్టు 3:**
శ్రావణమాసంలో అత్యంత వైభవంగా చేసుకునే మార్వాడి కాశి కావిడి యాత్ర ఆదివారం జగ్గంపేట రాజగోపాలస్వామి మందిరం నుండి ఇర్రిపాక భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి ఆలయం వరకు నడుచుకుంటూ కావిడితో పాదయాత్ర చేసారు. భక్తిశ్రద్ధలతో ఇర్రిపాక భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి ఆలయం వరకు నడుచుకుంటూ వెళ్లి వారు భక్తి శ్రద్ధలతో మోసుకువచ్చిన గోదావరి జలాలను ఇర్రిపాక మల్లికార్జున భ్రమరాంబికా అమ్మవారికి స్వామివారికి అభిషేకం చేసి మొక్కులను చెల్లించుకున్నారు. వీరికి రామవరం జంక్షన్ లో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు అడబాల వెంకటేశ్వరరావు వారికి వాటర్ బోటెల్స్, డ్రింక్స్, అందించారు. అనంతరం అడబాల వెంకటేశ్వరరావు మరియు నాయకులు కలిపి భక్తి శ్రద్దలతో కావిడ యాత్రలో పాల్గొని కాశీ కావిడను వారితో పాటు మోయడం జరిగింది. అనంతరం జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఏర్పాటు చేసిన విందుకు హాజరై విందు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మారిశెట్టి భద్రం, ఎస్ వి ఎస్ అప్పలరాజు, అడబాల వెంకటేశ్వరరావు, పంద్ర%ళి%గి రాంబాబు, జీను మణిబాబు, పాలచర్ల నాగేంద్ర చౌదరి,జోగారావు, మోతిలాల్ మాలి, భరత్ భాయ్ మాలి, జితేంద్ర రాజ్ పురోహిత్, డాన్ సింగ్ రాజ్ పురోహిత్, తేజ రాందేవ్ సి, నరేష్ దేవాసి, సంజీవ్ భాయ్, చంపెర్లాల్ ప్రజా పత్, బెహరారం చౌదరి, హరీష్ దేవాసి, తిక్మా రామ్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

### ప్రధాన రహదారుల్లో జంగిల్ కటింగ్ చేయకపోవడమే

# ? ప్రమాదాలకు కారణం



**వై రామవరం, పెన్ పవర్, ఆగస్టు 3 :**
మండలంలోని ప్రధాన రహదారులలో ఇరువైపులా జంగిల్ కటింగ్ చేయకపోవడంతో తరచూ ప్రమాదాలు సంభవిస్తున్నాయని వాహనదారుల ఆరోపిస్తున్నారు. అడ్డతీగల నుండి వై.రామవరం వరకు 30 కిలోమీటర్లు రహదారి పొడవునా జంగిల్ పెరిగిపోయి ఉందని వాహనదారులు అంటున్నారు. ఏ ఆర్ రహదారి పొడవున ఉన్న జంగిల్ గత సంవత్సరం కూడా కటింగ్ చేయలేదని, ఈ సంవత్సరం కూడా దాని జోలికి పోలేదని అన్నారు. ఆర్ అండ్ బి శాఖ సిబ్బంది నిర్లక్ష్యం కారణంగానే జంగిల్ కటింగ్ చేయించలేదని వాహనదారులు ఆరోపిస్తున్నారు. రహదారి వెడల్పు చేసిన రహదారి మలుపులలో జంగిల్ రోడ్డుపైకి రావడంతో ఎదురుగా వచ్చే వాహనం కనిపించడం లేదని దీని కారణంగా ప్రమాదాలు జరుగుచున్నయని అంటున్నారు. ఏఆర్ రహదారి నిర్మాణం పూర్తయిన ఐదు సంవత్సరాలు రహదారిని మెయింటైన్ చేయవలసిన బాధ్యత సదరు కాంట్రాక్టర్ పై ఉందని అంటున్నారు. తరచూ ప్రమాదాలు జరగడానికి పెరిగిపోయిన జంగల్ కారణమని, సంబంధిత అధికారులు స్పందించి వెంటనే ఏఆర్ రోడ్డు జంగిల్ కటింగ్ చేయించాలని, అదేవిధంగా చవిటి దిబ్బలు నుండి పందిరిమామిడి వరకు రహదారి పొడవున ఉన్న జంగిల్ కూడా కటింగ్ చేయించడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుచున్నారు.

# సివిల్ కానిస్టేబుల్ గా అలేఖ్య ఎంపిక

**కపిలేశ్వరపురం పెన్ పవర్ ఆగస్టు 3:**
ఏపీ కానిస్టేబుల్ పరీక్ష ఫలితాల్లో కపిలేశ్వరపురం మండలం కపిలేశ్వర పురం గ్రామానికి చెందిన నూక పెయ్యి అలేఖ్య సివిల్ కానిస్టేబుల్ గా ఎంపికైంది. శుక్రవారం ప్రకటించిన ఫలితాల్లో 131 మార్కులు కోనసీమ జిల్లా గర్ల్స్ విభాగంలో 17వ స్థానం సాధించింది అలేఖ్య తండ్రి కపిలేశ్వరపురం మండలం మాచర హై స్కూల్ పీజీటీ ఇంగ్లీష్ టీచర్ గా పనిచేయుచున్నారు.పోలీస్ యూనిఫామ్ పై ఉన్న మొక్కువుతో పోలీస్ అవ్వాలని లక్ష్యంతో కానిస్టేబుల్ పరీక్షకు సన్నద్ధమైనట్లు అలేఖ్య తెలిపింది ఈమె ఎంపిక పట్లకపిలేశ్వరపురం మండలం ప్రజలు అభినందనలు తెలియజేశారు.

